

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 15-10-2025 పేజీలు: 18


## గూగుల్ రాకతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖ




- టెక్ నిరుద్యోగులకు ఆశలు రెక్కేస్తున్న గూగుల్
- ఏపీ చారిత్రిక ఒప్పందం చేసుకున్న చంద్రబాబు సర్కార్
- ప్రభుత్వ చర్యలపై టెక్ నిరుద్యోగుల హర్షం
- భవిష్యత్ తరాలకు బాటలు
- 30 ఏళ్ళ ప్రణాళికలతో మౌలిక వసతులకు పునాది
- ఆసియా లో అతి పెద్ద ప్రాజెక్ట్

2 లో

## పద్మనాభంలో భారీగా అక్రమాల స్కాం ..?

బినామీ పేర్లతో ప్రభుత్వ ఇళ్లను కాజేసిన మహా ఘనులు..!



- పద్మనాభం అడ్డగా అనేక భారీగా అక్రమాలు జోరు
- కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- బినామీల పేరుతో పట్టాలు పొందిన అధికారులు, రాజకీయ నాయకులు
- ప్రభుత్వ ఇచ్చే పేదోడి ఇళ్ల స్థలాల్లో అధికారుల బినామీ..మాయ!!
- ఒక్కసారి ఏసీబీ దృష్టి సారిస్తే బాగోతాలు బట్టబయలు
- షాడో నాయకులే రింగ్ మాస్టర్లు..?

2వ పేజీలో

## విశాఖలో మరో కిలాడి..!!



2వ పేజీలో

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



విశాఖపట్నం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 3వ వార్డులో రూ. 81 లక్షలతో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు.

(తరువాయి 2వ పేజీలో)




# విశాఖలో మరో కిలాడి...

➩ నగరంలో మరో హని ట్రాప్ కేసు ➩ రూ.86లక్షలు లూటీ ➩సిపినిఆశ్రయించిన తెలంగాణా యువకుడు ➩విశాఖ లో వరుస ఘటనలు➩క్షుణ్ణంగా దర్యాప్తు కు ఆదేశించిన సీపీ

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో హనీ ట్రాప్ కేసులు పెరుగుతున్నాయి. సొసైటీలో బాగా డబ్బు, పరపతి ఉన్న వాళ్లను టార్గెట్ చేసి వారి నుంచి భారీగా నగదు, నగలు దోచేస్తున్నారు. మొదట పరిచయం పెంచుకొని తర్వాత వలపుల వల విసిరి ఆ తర్వాత వారికి దగ్గర ప్రేమను ఒలకబోస్తూ అవతలి వ్యక్తులను తమ చెప్పు చేతల్లోకి తీసుకుంటున్నారు. అటువంటి యువతులకు ఎట్రాక్ట్ అయిన సెలబ్రిటీలు కొందరు వారితో శారీరక సంబంధం ఏర్పరచుకొని, వారు చెప్పినట్లు వింటూ తమ ఆస్తులను తగలేస్తున్నారు. కొన్ని రోజుల తర్వాత అవతల మహిళ చేసిన మోసం గ్రహించి తాము మోసపోయామని పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తాజాగా తెలంగాణకు చెందిన ఓ యువకుడు విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చిని ఆశ్రయించి తాను హనీ ట్రాప్ కు బలయ్యానని, తనకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేయడం జరిగింది. గతేడాది పోస్టల్ శాఖ అధికారి ఇంట్లో చోరీకి పాల్పడిన మహిళే ఇప్పుడు ఈ మోసానికి పాల్పడినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. విచిత్రం ఏంటంటే భర్తతో సహా కుటుంబ సభ్యులంతా

ఈ దందాలో భాగస్వామ్యమైనట్టు సమాచారం. తన స్నేహితుడికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన మరో యువకుడితో పాటు బాధితుడిపైనా తిరిగి పోలీసులకు ఫిర్యాదివ్వడం గమనార్హం. తాను పోలీస్ కేసులో ఇరుక్కున్నానని, సహాయం చేయాలంటూ సదరు 'హనీ' తెలంగాణా వాసిని పరిచయం చేసుకుని, అన్ని రకాలుగా కలిసి తిరిగి ఇప్పుడు దారుణంగా మోసం చేయడంపై బాధితుడు తాజాగా విశాఖ పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించాడు. చినముషిడివాడకు చెందిన ఆ సెలబ్రిటీ వేరే వ్యక్తి ద్వారా పరిచయం అయిన బాధితుడ్ని వలలో వేసుకుని, నగలు, బంగారం దోచేసి, భారీగా నగదు నొక్కేసిన కిలాడీ లేడీ వ్యవహారంపై ఆరా తీయలంటూ సీపీ పెందుర్తి పోలీసుల్ని ఆదేశించినట్టు తెల్సింది. కేవలం మూడంటే మూడు నెలల్లో మొత్తం రూ. 1.30కోట్లకు మోసం చేయగా బాధితుడు మెల్లగా కొంత మొత్తం వెనక్కు తీసుకున్నట్టు తెల్సింది. నొక్కేసిన సొమ్ముతో ఆ హనీ విశాఖ నగరంలో ఆస్తులు కొనుగోలు చేయడం, మెట్రో నగరాల్లో ఒక మహిళా న్యాయవాదితో కలిసి జల్సాలు చేయడం అలవాటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాలన్నీ బాధితుడు తన ఫిర్యాదులో పూస గుచ్చినట్టు పేర్కొన్నాడని తెల్సింది. స్నేహంగా నటించి, అవతలి వాళ్ళను మోసం చేయడం, సన్నిహితంగా ఉన్నప్పుడు తీసిన ఫోటోలు, వీడియోల్ని చూపించి బెదిరించడం వంటి సంఘటనలపై అంతా అప్రమత్తం కావాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

### అప్రమత్తంగా ఉండాలి : సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

ఇలాంటి మాయ లేడీలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలియజేస్తున్నారు. సమాజంలో కాస్త పరపతి ,డబ్బు ఉన్నవాళ్లను ఇటువంటి మహిళలు తమ మాయ మాటలతో తమ వైపునకు తిప్పుకొని తర్వాత ఏకాంతంగా ఉన్న సమయంలో తెలియకుండా ఫోటోలు, వీడియోలు తీయించి సదరు వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేస్తూ భారీగా డబ్బులు గుంజేస్తున్నారు అంటూ చెప్పారు. అటువంటి కిలాడీల మాయమాటలకు లొంగకుండా అప్రమత్తంగా ఉండాలని సిపి హితవు పలికారు.

# గూగుల్ రాకతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖ

**విశాఖ సిటీ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఎపి ప్రభుత్వంతో ఒప్పందం కుదరం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విజనరీ తలచుకుంటే ఇలానే ఉంటుందనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని టెక్ నిరుద్యోగులు కుటుంబ సభ్యులు ఆకాశానికి ఎత్తేస్తూ ఉన్నారు. మంగళ వారం గూగుల్ డేటా సెంటర్ విశాఖలో రానున్నట్లు ప్రకటన వెలువడిన వెంటనే టెక్ నిరుద్యోగుల తల్లిదండ్రుల మనస్సుల్లో ఆశలు చిగురించాయి. తమ పిల్లలు దూరబారాలకు వెళ్లకుండా తమ ముందే ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయనీ ఉబ్బి తబ్బి అవుతున్నారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వం పదికాల పాటు ఉండాలని కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో జీవించి ఈ ప్రాంత భూములు కోల్పోయిన జిల్లా వాసులకు ఉద్యోగాల్లో అధిక శాతం కేటాయింపులు ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు మొదలైపోయాయి. విశాఖలో మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ అభివృద్ధి జరిగినంత వేగంగా జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఏమాటకు ఆ మాట అన్నట్లు ఉన్నది ఉన్నట్లే చెప్పుకోవాలని యే సెంటర్లో చూసినా ప్రభుత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

### గూగుల్ డేటా సెంటర్ రాకతో....

గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖపట్టణం సిటీ, పల్లెల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటాయని విజ్ఞానవంతులు అంచనాలు వేస్తున్నారు. నగరం రూపురేఖలు మారిపోతాయని ప్రజలు, విద్యావంతులు ఊహల్లో తేలిపోతూ ఉన్నారు. మంగళవారం ఢిల్లీలో గూగుల్ సంస్థతో జరిగిన ఒప్పందం శుభ పరిణామమని చంద్రబాబు తండ్రి కొడుకులను హృదయానికి హత్తుకునేలా ప్రజలు ఫీలవుతున్నారు. దీనికి తోడు ఇతర కంపెనీల రాక కూడా శరవేగంగా జరుగుతుంది. రెండు రోజుల క్రితం సిఫీ సంస్థ ఏర్పాటుకు మంత్రి లోకేష్ భూమి పూజ చేశారు. ఐటీ పార్కుల ఏర్పాటుకు ల్యాండ్ బ్యాంకు గుర్తించి సిద్ధం చేసింది. ఇప్పటికే మంత్రి నారా లోకేష్ విశాఖపట్టణం జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి 30 ఏళ్ళకు సరిపడా మౌలిక వసతుల ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని ఆదేశించి యున్నారు. ఇప్పటికే ప్రభుత్వం విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చి దిద్దే వరకు శ్రమిస్తామని ప్రకన చేసింది. అందులో భాగంగానే ఎకనామిక్ రీజియన్ లు ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. గూగుల్ డేటా సెంటర్ ఆసియాలోనే అతి పెద్దదని, సుమారు 85 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది దీని రాకతో మన యువతకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయి.

### అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్టు :

15 మాస్టర్ ప్లాన్ రోడ్లకు ప్రణాళికలు రచించారు. వాటిలో ఇప్పటికే ఏడింటికి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది.యాభై నిమషాలలో విశాఖసిటీకి చేరుకొనే విధంగా ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. నగరం నుండి భోగాపురం ఏయిర్ పోర్టుకు వచ్చిపోయే రహదారులన్నీ విశాలంగా ఉండేట్లు ప్రభుత్వం ప్రతినపూనింది. 2026 ఏప్రిల్, మే నాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరింద్ర ప్రసాద్ తెలిపారు.

### భవిష్యత్ నీటి అవసరాలు:

జిల్లాలో ఉన్న 526 చెరువులు, 24 నీటి కుంటలను ఎన్.ఆర్.ఈ.జి.ఎస్., సీఎస్సార్ నిధులతో ఆధునికీకరించి పోలవరం ఎడుమ ప్రధాన కాలువ నుంచి 23 టీఎంసీల నీటిని తరలించి నింపాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. పోలవరం నీటితో చెరువులు, కుంటలు నింపడం ద్వారా నగరంలో తాగునీటి, ఇతర అవసరాలకు తగిన విధంగా జలవనరులకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఎన్ డి ఎ ప్రభుత్వం విశాఖ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రయాణించాలని ప్రజల మనస్సులను చూరగొనాలని మనమంతా ఆశిద్దాం.

# పద్మనాభంలో భారీగా అక్రమాల స్కాం..?

**పద్మనాభం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** అర్హతలు గల పేదవారికి కేటాయించిన ఇళ్లల్లో భారీ అవకతవకలు జరిగినట్లు తెలుస్తుంది. గత రాష్ట్ర ప్రభుత్వం హయాంలో అర్హులైన పేదలందరికీ ఇల్లు కేటాయించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేర్చే విధంగా అప్పటి ప్రభుత్వం సుమారు 30 లక్షల మందికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు పట్టాలు ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అయితే ఇదే అదునుగా చూసుకుని అధికారులు వారి చేతివాటాన్ని చూపించి, పలు అక్రమాలకు పాల్పడ్డారు.

### పద్మనాభంలో భారీగా అక్రమాలు ?..

విశాఖపట్నం జిల్లా పద్మనాభం, కృష్ణాపురం ప్రభుత్వ కాలనీ సర్వే నెంబర్ 60/1 లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. పద్మనాభం మండలంలో ఇళ్ల కేటాయింపుల విషయంలో జరిగిన అక్రమాలు,ఏ మండలంలో కూడా జరగలేదని తెలుస్తుంది. ముఖ్యంగా మండలంలో నిర్మించిన అన్ని ప్రభుత్వ కాలనీలలో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి.

### కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోని అధికారులు!!..

అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రభుత్వ కాలనీలలో సంబంధిత అధికారులు కాసులకు కక్కుర్తి పడి చేతివాటం చూపించినట్లు తెలుస్తుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడవలసిన అధికారులే ఇలా కాసులకు కక్కుర్తి పడి అక్రమాలకు పాల్పడుతుండడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఒక మండల స్థాయి అధికారులే కాకుండా, జిల్లా స్థాయిలో కూడా సంబంధిత అధికారులు చేతివాటం చూపించినట్లు చర్చించుకుంటున్నారు.

### బినామీల పేరుతో పట్టాలు పొందిన అధికారులు,రాజకీయ నాయకులు?..

ఈ మండలంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి సహాయం చేయవలసిన అధికారులు, రాజకీయ నాయకులే బినామీల పేర్లతో పట్టాలు పొందినట్టు తెలుస్తుంది. అమాయకులైన అర్హత ఉన్న చాలా మంది లబ్ధిదారులను మభ్యపెట్టి, ఆశ చూపించి వాళ్లను బినామీలుగా పెట్టి అధికారులు, రాజకీయ నాయకులు స్థలాలు పొందినట్లు చర్చించుకుంటున్నారు. విషయం సంబంధిత అధికారుల దృష్టికి వచ్చినా సరే ఎవరూ పట్టించుకున్న దాఖలాలు అయితే లేదు.

### అవినీతి నిరోధక శాఖ దృష్టి పెట్టాలి..!

మండలంలో అధికారులు చేస్తున్న ఇటువంటి తప్పులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దృష్టి పెట్టి, సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ ఇటువంటి అధికారుల నుండి ప్రజలను కాపాడాలని స్థానికంగా ఉన్న ప్రజలు వేడుకుంటున్నారు.స్థానిక అధికారులు అలాగే స్థానిక రాజకీయ నేతలు ఫుల్ బినామీ పేర్లతో ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న ఇళ్లను కాజేయడంపై విమర్శలు వస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే అలాగే జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి నిజమైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపులు జరిగేలా చూడాలని అభ్యర్థిస్తున్నారు.

# క్రీడలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత...




**భీమునిపట్నం, అక్టోబర్ 14, మేజర్ న్యూస్:** భీమిలీ లో ఖేలో ఇండియా అస్మిత ఉమెన్స్ రగ్బీ లీగ్ టోర్నమెంట్ కు మంగళవారం భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నాయని,ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అర్షవర్ధన్, రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి రామాంజనేయులు స్థానిక కార్పొరేటర్ గాడు.చిన్నికుమారి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు లలిత్ కుమార్ మరియు కార్యదర్శి కిషోర్ జిల్లా సంగ ఉపాధ్యక్షులు నల్ల. శ్రీనివాస్, సభ్యులు మురళి ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో

## - జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి వీరాంజనేయ

**విశాఖ సిటీ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** దేశంలో అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంగళ వారం ఒప్పందం కుదిరినట్టు విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బలవిరాంజనేయ స్వామి తెలిపారు. ఇది రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఉత్తరాంధ్రను ప్రపంచ పటంలో నిలపనుందన్నారు. ఈ ఒప్పందంతో డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పాత్ర పోషించిందని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్ గా, ఏ సిటిగా విశాఖ నిలవనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నట్లు అంచనా వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో రాష్టానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు విశాఖ ప్రజల తరపున మంత్రి డోల కృతజ్ఞతలు తెలిపారు.

# జీఎస్టీపై అవగాహనకు షాపింగ్ ఫెస్టివల్

**- ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్ లో నాలుగు రోజుల పాటు కార్యక్రమాలు**

**- స్వయం సహాయక సంఘాలు, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ సంస్థలతో 60 స్టాళ్లు నిర్వహణ**

**విశాఖ సిటీ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** 2.0 సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి 19వరకు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆహార తయారీ తదితర చిన్న, పెద్ద తరహా వ్యాపార సంస్థల సౌజన్యంతో సుమారు 60 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని కలక్టర్ ప్రకటించారు. ఉదయం 10.00 నుంచి రాత్రి 10.00 గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. షాపింగ్ ఫెస్టివల్ లో భాగంగా జీఎస్టీపై అవగాహన శిబిరం ఉంటుందని, అలాగే ప్రజలను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల్లో భాగంగా ప్రజలకు చేకూరుతున్న ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించే నిమిత్తం ఈ నెల 16వ తేదీ నుంచి ఏయూలో నిర్వహించబోయే షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణ, ఇతర అంశాల గురించి జీఎస్టీ, టూరిజం అధికారులతో కలసి ఆయన మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పేరుతో సెప్టెంబర్ 22వ తేదీ నుంచి దీపావళి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించామని, దానిలో భాగంగా ఈ షాపింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, ప్రజలంతా వచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నామన్నారు. అధికారుల పర్యవేక్షణలో స్టాల్స్ నిర్వహణ జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున జీఎస్టీ తగ్గించి వినియోగదారులకు మేలు చేకూర్చాయనీ, ఆ ప్రయోజనాలను వారికి సవివరంగా తెలియజేసేందుకు ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపెద్ద వ్యాపార సంస్థలతో పాటు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వినియోగదారులను ఉత్సాహ పరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రోత్సహించేలా లక్కీ డ్రా ఉంటుందని వివరించారు. విశాఖ ప్రజలంతా సహకరించి షాపింగ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. స్టేట్ జీఎస్టీ అదనపు కమిషనర్ ఎస్.శేఖర్, అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, టూరిజం అధికారిణి జె. మాధవి,హొటల్స్ అండ్ టూరిజం అసోసియేషన్ ప్రతినిధి పవన్ కార్తీక్ పాల్గొన్నారు.



# ఆరిలోవ పోలీసులకు ప్రశంసలు

**- 2011లో హత్య కేసు నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఆరిలోవ పోలీసులు**

**- సీ పీ శంఖబత్ర భాగ్చీ అభినందనలు**

**ఆరిలోవ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** ఓ హత్య కేసులో ప్రధాన ముద్దాయి అయిన తిరుమల రాఘవ రాజు అలియాస్ టింకు సుమారు ఆరేళ్లగా కోర్టుకు హాజరు కాకుండా పోలీసులకు సవాల్ విసిరుతూ... దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిని ఆరిలోవ సిఐ హెచ్ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి ఎంతో చాకచక్యంతో పట్టుకుని అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, సిఐ హెచ్ మల్లేశ్వరరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... 2011 సంవత్సరంలో బాలాజీ నగర్ ఆరిలోవ సెంట్ అనస్ స్కూల్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో పందిరి రవి అనే యువకుడ్ని పాత కక్షలు కారణంగా బాలాజీ నగర్ కు చెందిన తిరుమల రాఘవ రాజు అలియాస్ టింకు తో పాటు ఆరుగురు వ్యక్తులు కలిసి అతి దారుణంగా కత్తులతో వీధి వీధులు వెంటాడి దాడి చేసి నరికి హత్య చేశారు. అప్పటిలో ఈ హత్య ఆరిలోవ ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. రవి అన్నయ్య పందిరి ప్రకాష్ ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టుకి హాజరు పరిచి చార్జీ ఫైల్ చేశారు. తదుపరి అదే ఏడాది పోలీసులు ఏడుగురుపై రౌడీషీట్లు తెరిచారు. ప్రధాన ముద్దాయి టింకు మాత్రం 2019 నుండి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. మిగిలిన ఆరుగురిని కోర్టు వారు యావజ్జీవ కారాగార శిక్ష వేసి జైలుకు పంపించారు. ఇందులో ముద్దాయిలైన అక్క బోయిన అప్పలరాజు, ముద్దాడ అమర్నాథులు జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. వానపల్లి శివ బెయిల్ పై విడుదలయ్యాడు. మరో ముగ్గురు కోరాడ సాయికుమార్, సాదే వినయ్ సంపత్, షేక్ నాగూర్ మృతి చెందారు. ఏ1 గా ఉన్న టింకు మాత్రం పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరగడంతో సిఐ మల్లేశ్వరరావు కేసును ఛాలెంజింగ్ గా తీసుకొని తన సిబ్బంది అయిన శాంతి భద్రతల ఎస్సైలు వై. కృష్ణ, శంకర్ యాదవ్, రాందాస్ సహాయంతో ఒక టీం గా ఏర్పడి ఆరు, ఏడు నెలలుగా పక్కా నిఘా వేసి డిజిటల్ వాచ్ పెట్టి ముద్దాయి సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కానిస్టేబుల్స్ జి. అప్పారావు, వరహాల నాయుడు అనకాపల్లి జిల్లా పెదమాదిన గ్రామం రావికమతం నక్కపల్లి మండలం లో ఎంతో చాకచక్యంతో టింకూను పట్టుకుని అరెస్ట్ చేశారు. 6 సంవత్సరాలుగా దొరకని ముద్దాయిని రాత్రి పగలు అనకుండా శ్రమపడి పట్టుకున్న సీ ఐ మల్లేశ్వరరావు టీం ను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి టెలిఫోన్ కాన్ఫరెన్స్లో ప్రశంసించి అభినందనలు తెలియజేశారు.



## ఇంచార్జి కమీషనర్ ని కలిసిన ఏంఆర్డీఏలో చైర్మన్

**విశాఖపట్నం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ ఇటీవల బదలీ తదుపరి ఇంచార్జి కమిషనర్ గా బాధ్యతలను చేపట్టిన జిల్లా కలెక్టర్ శ్రీ హరేందర ప్రసాద్ ని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వీ ఏంఆర్డీఏలో ప్రస్తుతం చేపడుతున్న పలు అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి గతుల గురించి కూలంకషంగా చర్చించారు.

## కిడ్నీ బాధితుడుకు
## స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**భీమునిపట్నం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా, భీమిలి లో నివాసిస్తున్న ఆటో డ్రైవర్ మార్గాన.వీర వెంకట మోహనరావు గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. తన రెండు కిడ్నీలు పాడైపోవడం వల్ల వైద్య ఖర్చులకు నిమిత్తం ఇబ్బంది పడుతున్నారని తెలియడంతో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల. శ్రీరామచంద్ర మూర్తి వారి ఫౌండేషన్ తరఫున వారి చేతుల మీదుగా మంగళవారం ఫౌండేషన్ కార్యాలయంలో ఆర్థిక సహాయంగా 10000/- రూ. కిడ్నీ బాధితునికి ఇచ్చారు.

# మార్కెట్లను అభివృద్ధిలోకి తేవాలి

**- గంటా ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ సమీక్ష సమావేశం**

**భీమునిపట్నం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీసమీక్ష సమావేశంలో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్కెట్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, మార్కెట్లు అభివృద్ధి చెందినట్లయితే ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుందని పేర్కొన్నారు. మార్కెట్ పునవ్యవస్థీకరణ మొదలకు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అనంతరం భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు మాట్లాడుతూ రైతు పండించే పంటను నిర్ణీత కాలంలో క్రయవిక్రయాలు జరపాలంటే మార్కెట్లో ఆధారమని అటువంటి మార్కెట్లను అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకుతాను కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గంలో మార్కెట్లను పరిశీలించి అందులో కొన్ని మార్కెట్లను వినియోగంలోకి తెచ్చినట్లయితే రైతులకు అందుబాటులో



ఉంటాయని, అలాగే భీమిలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థలంలో కొత్తగా మొక్కల నాటి, రైతు బజారు ఏర్పాటు చేస్తామని, అలాగే మార్కెట్కు ఆనుకొని ఉన్న స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తామని, ఈ సందర్భంగా చైర్మన్ పురిమిన రామస్వామి నాయుడు తెలిపారు. సమావేశంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ కార్యదర్శి లక్ష్మి చైతన్య, వైస్ చైర్మన్ జగన్నాథం,వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, డైరెక్టర్లు రామలక్ష్మి, నాయుడు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ



**ఆరిలోవ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వవార్డు రవీంద్రనగర్ లోవార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో బాబు సూరిటీ- మోసం గ్యారంటీ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. అనంతరం గడపగడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపు హామీలతో ఏ విధంగా అధికారంలోకి వచ్చారో వివరించారు. ఆయనతోపాటు రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గుడాపాటి విక్టర్,తూర్పు మహిళ అధ్యక్షురాలు కె.శిరీష,జిల్లా కార్యదర్శి బొండా శ్రీనివాస్, తూర్పు సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు నగిరెడ్ల పోలిశెట్టి,తూర్పు వాణిజ్య విభాగం అధ్యక్షుడు వైద నారాయణరావు,తూర్పు ఎస్సి విభాగం అధ్యక్షుడు బంగారు భవాని శంకర్,ఎడ్యుకేషన్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ పతివాడ వెంకటలక్ష్మి,కంట్రెడ్డి కన్నబాబు,చలం,అబ్దుల్ రావుఫ్,కె.తులసి,కిలపర్తి గోవింద్,ఒమ్మి శ్రీను,పైడిరాజు,కాంతం,వీరమ్మ,కుమారి,రాధ,దేవి,చిట్టి వార్డులో సీనియర్ నాయకులు పాల్గొన్నరు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపండి



**పద్మనాభం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండల వైసీపీ పార్టీ కార్యాలయం లో మండల వైసీపీ పార్టీ కార్యకర్తల సమావేశం మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీ లను రాష్ట్రానికి తీసుకువస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని ప్రైవేటుపరం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వైసీపీ పార్టీ ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భీమిలి నియోజకవర్గంలో పద్మనాభం మండలానికి 10000 సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సంతకాలు సేకరణ పెద్ద ప్రజా ఉద్యమంగా చేయాలని అందుకు గ్రామస్థాయిలో ఉన్న నాయకులు కార్యకర్తలు నడుము కట్టి బాధ్యతగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, మండలంలోని వైసీపీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణీ బాలింతలు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. మండలంలో ఎస్ బూర్జి వలస అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. మహిళలకు చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించారు . పౌష్టికాహార కిట్లను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పిల్లలతో సరదాగా చిన్నారుల ఆటపాటలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త ఇందిర పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

### - ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 14: మేజర్ న్యూస్ :** జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేద, మధ్యతరగతి, రైతాంగ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. ఈరోజు స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆనంద గజపతి ఆడిటోరియంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగానికి, వినియోగదారులకు సవరించిన జిఎస్టి 2.0 తో లబ్ధి చేకూర్చే విషయాలను విశద పరిచారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ 2.0 విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రెండు స్లాబ్ల విధానంతో జీఎస్టీని నూతనంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. సెకండ్ జనరేషన్ లో భాగంగా సవరించిన జీఎస్టీ విధానం వల్ల నిత్యావసర సరుకులతోపాటు రైతులకు వ్యవసాయ పనిముట్ల ధరలు బాగా తగ్గుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, జిల్లా పరిషత్ సీఈఓ సత్యనారాయణ కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నిర్మలా జ్యోతి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవి రమణమూర్తి, క్రిడై ప్రతినిధులు సుభాష్ చంద్రబోస్, సురేంద్ర, రాజశేఖర్, చెరుకూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సీతారాముల ఉత్సవ విగ్రహావిష్కరణ

### - పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల దంపతులు





**లక్క వరపు కోట, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** మండ లంలోని రంగా రాయపురం గ్రామంలో గల పురాతన రామాలయంను పునరుద్దరణ చేయడంతో పాటు నూతన ఉత్సవ విగ్రహా ఆవిష్కరణ శ్రీ చిదంబర స్వామి ఆలయ శిఖర యంత్ర పూర్ణ ఖలస స్థాపన కార్యక్రమం సోమవారం నుంచి ఆలయ కమిటీ చైర్మన్ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు దంపతులు ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభం అయ్యింది. మంగళవారం క్షీరాది వాసం జలాది వాసం ధ్యా నాది వాసం సకల దేవత మండపారాధన అగ్ని ప్రతిష్ట తదితర పూజాది కార్యక్రమం నిర్వహించడం ఈ పూజలలో ఎస్.కోట నియోజక వర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహా ఆవిష్కరణ చేసి వేద పండితుల ఆశీర్వాదములు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల ఉత్సావ విగ్రహల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది రాత్రి 8 గంటలకు ఆనందాశ్రమ పిఠాది పతి రాష్ట్ర సాదు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసనంద సరస్వతి చే ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది బుధవారం ప్రత్యేక పూజలతో పాటు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కరెడ్ల రామలక్ష్మి, శ్రీనివాస్ దంపతులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు

## ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, అక్టోబర్ 14: మేజర్ న్యూస్ :** గూగుల్ టెక్ సంస్థతో విశాఖలో డేటా సెంటర్ కోసం నేడు జరుగనున్న ఎంఓయు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కి ఎమ్మెల్యే బేబినాయన ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్నం నగరాన్ని ఒక టెక్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తూ, ఎంతో మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా గొప్ప విషయమన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పఠంలో నిలిపిన శిల్పి నారా చంద్రబాబు నాయుడు అని, అలాంటి మహానుభావుడు మంగళవారం విశాఖపట్టణాన్ని మన రాష్ట్రానికే ఐటి హబ్‌గా నిర్మించి, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారని కొనియాడారు.

## పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ జీఎస్టీటీతో మేలు




**నెల్లిమర్ల, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ జీఎస్టీటీతో మేలు జరుగు తుందని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు చెప్పారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, చైర్ పర్సన్ బంగారు సరోజిని హాజర య్యారు. బంగార్రాజు మాట్లాడుతూ వినియోగ దారుల వస్తువులపై 28 శాతం ఉన్న జీఎస్టీ 18శాతం తగ్గించారని చెప్పారు. దీంతో టీవీలు, ఫ్రిజ్ లు, ఏసీలు తదితర 375 వస్తువులు సూపర్ జీఎస్టీతో సరసమైన ధరలకు లభించ నున్నట్లు చెప్పారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం మధ్య తరగతి కుటుంబాలకు గృహ సౌకర్యాలను సులభతరం చేయడంతో పాటు జీవణ ప్రమాణాన్ని పెంపొందిస్తుం దని చెప్పారు. దేశీయ తయారీ పరిశ్రమకు ఊతమిచ్చి వినియోగదారుల డిమాండ్‌ను పెంచడంలో సహాయ పడుతుందని తెలిపారు. భవన నిర్మాణ సామగ్రిపై జీఎస్టీ తగ్గించారని వెల్లడించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, కమిషనర్ టి.జయరాం, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, కూటమి నాయకులు బొంతు రమణ, యడ్ల గోవిందరావు, ఆల్తి శ్రీనువాసరావు, కరుమజ్జి గోవిందరావు, పోతల రాజప్పన్న, కాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

## బాడంగి కేజీబీవీను అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి





**బాడంగి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** స్థానిక కేజీబీవీ పాఠశాలను విజయనగరం జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి అకస్మాత్తుగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును తెలుసుకొని హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం వసతి త్రాగునీరు, డార్మెటరీని, పరిసరాల పరిశుభ్రత తదితర అన్నింటిని అణువణువునా ఆయన పరిశీలన చేశారు. విద్యార్థులకు అందించే ప్రతిదీ కూడా నాణ్యతలో రాజీ పడకూడదని మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారము తప్పనిసరిగా అందించాలి అని లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నాణ్య మైన విద్యతోపాటు మెనూ కూడా నాణ్యంగానే అందిం చాలని ఆయన కేజీబీవీ ప్రిన్సిపాల్ జి హరితకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి టిసి దేవరపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మద్యాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి



**పూసపాటి రేగ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** మద్యం దుకాణాలలో నాణ్యమైన మద్యాన్ని అమ్మకాలు నిర్వహించేలా నిరంతరం ఎక్సైజ్ శాఖ నిఘాలో ఉండాలని జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు అన్నారు. బి భోగాపురం ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్ర రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రైమ్ రేట్‌ను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్‌కు సూచించారు. ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని అందించే విధంగా ఎప్పటికప్పుడు దుకాణాలను తనిఖీ చేయాలని ఈ సందర్భంగా సీఐ కు మార్గ నిర్దేశం చేశారు. షాపులలో ఉన్న మద్యం నమూనాలను సేకరించి విశాఖపట్నంలో ఉన్న రీజనల్ కార్యాలయానికి శాంపిళ్లను పంపాలని సీఐ రవికుమార్ కు ఆదేశించారు. అక్రమ మద్యం విషయంలో ఎప్పటికప్పుడు దాడులను నిర్వహించి ప్రత్యేక రూట్లలో మెగా నిర్వహించి గొలుసు దుకాణాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం నాణ్యమైందా కాదా అన్నదానిపై ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకుని చెక్ చేసుకోవచ్చని అన్నారు.

# డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామరక్ష



**- వైసిపి యువ నేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**

నరసన్నపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్: జలుమూరు మండలం పర్లాం గ్రామం లో పర్లాం - అందవరం - మాకివలస క్లస్టర్ పరిధి రచ్చబండ మరియు గొటివాడ గ్రామం లో గొటివాడ - కూర్మనాధపురం - రామయ్యవలస క్లస్టర్ పరిధి రచ్చబండ(కార్యకర్తల తో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో సంక్షేమం కంటే కక్షలకే అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వైసీపీ కార్యకర్తలను ఇబ్బందుల గురి చేయడమే కూటమి లక్ష్యంగా పాలను కొనసాగుతుందని, అందుకోసమే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ఆవిష్కరించాలని, కార్యకర్తలకు జరిగిన అన్యాయాలను, కష్టాలను కార్యకర్తలే నేరుగా డిజిటల్ బుక్ లో నమోదు చేయవచ్చునని సూచించారు. కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ కార్యకర్తలకు రాబోయే జగనన్న పాలనలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామరక్ష లాంటిదని కృష్ణ చైతన్య అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కోసం కూటమి సర్కార్ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యను నిరోధిస్తామని, అందుకే కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని చైతన్య అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వాన గోపి ,జిల్లా ఉప అధ్యక్షులు బగ్గు రామక్రిష్ణ, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు,మండల అధ్యక్షులు కనుసు సీతారాం, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్, నియోజకవర్గ అంగన్వాడి విభాగం అధ్యక్షులు బగ్గు లక్ష్మణరావు, మండల యూత్ అధ్యక్షులు జుత్తు నేతాజీ,మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విటల్ రావు, మండల విభాగం అధ్యక్షులు పొన్నాన ముసలినాయుడు, సర్పంచ్లు శిమ్మ నాగేశ్వరరావు , బలగ అర్జున్, రేగాన శ్యాం, తాడేల త్రినాధరావు ధర్మాన రమణమూర్తి , రాష్ట్ర కార్యదర్శి కొబగాపు నాగరాజు , జిల్లా యువజన కార్యదర్శి కొబగాపు ఉదయ్,మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పారావు , మండల ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ తవిటి నాయుడు మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నవిరి పోతయ్య , మండల సోషల్ మీడియా అధ్యక్షులు కర్రి అయ్యప్ప , మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పిట్ట ప్రసాద్, త్రినాథ్ , మొయ్యి మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 తో ప్రజలందరికీ మేలు




**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

నరసన్నపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్: నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దేశ ప్రజలందరకూ 2.0 జిఎస్టి సవరణతో మంచి చేసిందని, అన్ని రకాల వస్తువులపై సేవ రుసుమును తగ్గించి, ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, కుటుంబ వార్షిక భారాన్ని తగ్గించేందుకు కృషి చేసిందని, జీఎస్టీ ఫలాలు ప్రజలందరికీ అందెందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. జీఎస్టీ అమలు వల్ల తగ్గిన ఫలాలు ప్రజలకు అందేందుకు రేట్లు సవరించి అమ్మేందుకు వ్యాపారం ప్రోత్సహించాలని, అధికారులకు సూచించారు. జీఎస్టీ 2.0 వల్ల అమలతో తగ్గిన ధరలు, జీఎస్టీ ఫలాలు ప్రజలకు అందకపోతే జిఎస్టి అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలలో పన్నుల చెల్లింపు పట్ల అవగాహన పెంచడం, తగ్గించిన జిఎస్టి వలన ప్రజలకు ఎంతో మేలని జీఎస్టీ 2.0 ఫలాలు అందరికీ దక్కాలని పారదర్శకమైన వాణిజ్య వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బగ్గు అర్చన ,కార్పొరేషన్ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, జిఎస్టి అధికారులు, వ్యాపారస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


**- జీఎస్టీ ఫలాలు సామాన్యులకు అందేనా**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా 2.0 జీఎస్టీ ఫలాలు ప్రజలందరికి అందాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. కానీ నరసన్నపేట పరిసర ప్రాంతాల్లో ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ఫలితాలు అందుతున్నాయా అనేది ప్రశ్నగా మారింది. షాపింగ్ మాల్స్ సూపర్ మార్కెట్లలో, కిరాణా దుకాణాల్లో దీనికి సంబంధించిన తగ్గింపు ఎక్కడా కానరావడం లేదు. ధరల పట్టీలు ఏర్పాటు చేయడం లేదు. తగ్గిన ధరలు ప్రజలకు సూచించే బోర్డులు ఎక్కడ ఏర్పాటు లేదు. కనీసం ఏ షాపింగ్ మాల్ లోను, సూపర్ మార్కెట్లలోనూ కిరాణా దుకాణాలలోనూ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తనిఖీ చేసిన ఘటనలు వెతికినా కనిపించడం లేదు. ప్రజలు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని సంకట స్థితిలో ఉన్నారు. ప్రజలకు అవగాహన కల్పించవలసిన వాణిజ్య శాఖ అధికారులు, పత్రికా ముఖంగా గాని, తనిఖీలు ద్వారా గాని ప్రజలకు సమాచారం అందిస్తే జీఎస్టీ 2.0 ఫలితాలు కొంతమేరకు ప్రజలకు అందవచ్చు. ప్రస్తుతం ప్రచార ఆర్భాటం తప్ప వాస్తవముగా ఎక్కడ అమలైన ఘటనలు కానరావడం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా వాణిజ్య శాఖ అధికారులు వ్యాపారులకే అవగాహన కల్పించకుండా, సామాన్య ప్రజలకు అవగాహన కల్పించి, జీఎస్టీ ధరల్లో మార్పు లేకపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలో షాపింగ్ మాల్స్ సూపర్ మార్కెట్లు కిరాణా దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. సమాచారాన్ని ప్రజలకు అంది ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# వైసీపీ చీకటి వ్యాపారమే కల్తీ మద్యం ఘటన

**- రాష్ట్ర కలింగ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ రోనంకి కృష్ణమ నాయుడు**



**నరసన్నపేట, అక్టోబర్ 14, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వ గత16 నెలల నుండి జోడెద్దుల బండిలా సంక్షేమము, అభివృద్ధి పాలనతో ముందుకు సాగుతూ ఇచ్చిన హామీలన్నిటితోపాటు సూపర్ సిక్స్ సూపర్ హిట్ గా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి పాలనా దక్షతను చూసి ఓర్వలేని వైయస్సార్సీపి పార్టీ నేతలు ప్రజలలో అపోహలు కలిగించేందుకు చేస్తున్న దుష్ప్రచారం ప్రజలు అసహ్యంచుకుంటున్నారని రాష్ట్ర కళింగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణమ నాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలచే ప్రతిపక్ష హెూదా కూడా పొందలేని వైయస్సార్ సిపి పార్టీ తుమ్మలపల్లి కల్తీ మద్యం ఘటనపై తప్పుడు ప్రచారంతో వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. తుమ్మలపల్లి కల్తీమద్యం ఘటనపై అరెస్ట్ అయిన జనార్ధన్ ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారము వైసిపి కి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ ప్రధాన నిందితుడని ఆయన చేసే అక్రమ వ్యాపారాల భాగమే కల్తీ మధ్యమని, గత వైసిపి ప్రభుత్వం పాలనలో అక్రమాలకు అన్యాయాలకు అలవాటు పడిన నేతలు వాటిని కొనసాగించే ప్రక్రియలో నేడు ఈ కల్తీ మద్యం వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. కల్తీ మద్యం అమ్మినవారే ( నిందితులే ) ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని, రోనంకి అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యానికి తిలోదకాలు ఇచ్చి ఎన్నో అక్రమాలకు అలవాటు పడ్డ వైసీపీ నాయకులు, ప్రజల వాక్కు స్వాతంత్రాన్ని కూడా హరించారని, తప్పుడు కేసులతో స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా పోటీ చేయకుండా అక్రమ కేసులు బనాయించారని, చీకటి జీవోలు తెచ్చి, వైసీపీ వారే మద్యం చేశాలను ప్రతిపక్ష పార్టీల వారు ఇంట్లో పెట్టి పోటీలకు హానర్హులుగా చేశారని, నికృష్ట పాలనకు వైసీపీ పెట్టింది పేరని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కల్లబొల్లి అబద్ధాలు చెబుతూ అమరావతి మునిగిపోయిందని, యూరియా కొరత ఏర్పడిందని, అక్రమ మద్యం అమ్ముతున్నారంటూ దుష్ప్రచారం చేస్తూ ప్రజలలో అవుతున్నారని రోనంకి కృష్ణం నాయుడు అన్నారు . వైసీపీ క్యాడర్ లో ఉన్న నిస్సహాయతను నాయకులు ప్రేరేపించేందుకు ఇలా చేస్తున్నారని, వైసీపీ ప్రజల్లో పలచనైందని, ప్రజలు వైసీపీని చీకొ డుతున్నారని, దాని దృష్టి మరలచేందుకు కల్తీ మద్యం ఘటనని తెరమీదకు తీసుకొచ్చారని వైసీపీ నీచ సంస్కృతికి నిదర్శనమని రోణంకి అన్నారు. కూటమి సర్కార్ 16 నెలలుగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగిపోతుందని, ప్రజలు చంద్రబాబు పాలనకు బ్రహ్మరథం పడుతున్నారని చూసి ఓర్వలేని వైసీపీ నాయకుడు తప్పుడు ప్రచారం ప్రజలు గమనిస్తున్నారు.

# అస్వస్థతతో నౌపడ ఆస్పత్రిలో వృద్ధురాలు మృతి

**- వైద్యులు సమ్మెలో, సమయపాలన పాటించని స్టాఫ్ నర్స్**

సంతబొమ్మాళి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్: నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సాయంత్రం దుర్గాసి సావిత్రి (63) అనే వృద్ధురాలు అస్వస్థతకు గురై మృతి చెందింది. వివరాల్లోకి వెళితే పాత లింగూడు గ్రామానికి చెందిన సావిత్రి నౌపడ గ్రామానికి చెందిన బంధువుల ఇంట్లో ఆదివారం జరిగే కార్యక్రమానికి వచ్చింది. మంగళవారం వంటిలో నీరసంగా ఉందని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకుంది. డాక్టర్లు సమ్మెలో ఉండటం వలన సిబ్బంది ఆమెకు టాబ్లెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చారని బంధువులు తెలిపారు. ఇంటికి వచ్చిన ఆమె స్పృహ కోల్పోయింది. స్పృహ కోల్పోయిన ఆమెను బంధువులు వెంటనే ఆస్పత్రుకి తీసుకువచ్చారు. అక్కడ ఉన్న సిబ్బంది తక్షణమే వైద్యం అందించి సిపిఆర్ చేసి , సమ్మెలో ఉన్న వైద్యాధికారిణుల ఆధ్వర్యంలో, అలాగే ఆసుపత్రికి నియమించిన ప్రత్యేక విద్యాధికారిణి సలహాలతో వైద్యం అందించినప్పటికీ ఆమె ప్రాణాలు దక్కలేదు. సమ్మెలో ఉన్న వైద్యాధికారులు ఆధ్వర్యంలో వైద్య చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం టెక్కలి తీసుకెళ్లేందుకు 108 మనం కోసం వేచి చూసేలో ఆమె మరణించింది. ఆమెకు సరైన సమయానికి నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది స్పందించి తక్షణమే వైద్యం అందించిన సావిత్రమ్మ మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. సమ్మెలో ఉన్న మానవత దృక్పథంతో తక్షణమే స్పందించిన వైద్యాధికారిణులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

**- సమయం పాలన పాటించని స్టాఫ్ నర్స్**

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టాఫ్ నర్స్ ల కొరత ఉంది. అయితే ఉన్న ఇద్దరు స్టాఫ్ నర్స్ లను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు ఒకరిని, సాయంత్రం 6 గంటల నుంచి మరొకటి రోజు ఉదయం 8 గంటల వరకు ఒకరిని విధులు నిర్వహించాలని వైద్యాధికారులు



డ్యూటీ చార్ట్ నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఆరు గంటలకు రావాల్సిన స్టాఫ్ నర్స్ సుమారుగా గంట ఆలస్యంగా రావడం విశేషం. ఏదేమైనా జిల్లా వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్టాప్ నర్సుల కొరత లేకుండా చూడాలని సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సూర్య

బుధవారం 15 అక్టోబర్ 2025

## అంగరంగ వైభవంగా విజయ దుర్గా దేవి ఆలయ 12 వార్షికోత్సవ వేడుకలు



పెదగంట్యాడ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 75 వ వార్డు కండిపిల్లి వారి వీధిలో కొలువుతీరిన శ్రీ విజయ దుర్గా దేవి ఆలయం 12 వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంచామృత సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకములు నిర్వహించి అమ్మవారిని సుందర వందనంగా అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, అరుణ థియేటర్ ప్రొప్రైటర్ తిప్పల నితీష్ రెడ్డి పాల్గొని అమ్మవారినిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ కండిపిల్లి వారి వీధి ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉన్నాయని నేటికీ ఆలయం నిర్మించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు కమిటీ సభ్యులు ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం అన్న సమారాధన వితరణ వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ,ఈశ్వర్ శర్మ, పూజా అర్ధము చండి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దుర్యోధన లక్ష్మి, లావణ్య,వాసంశెట్టి వెంకటేశ్వరరావు,పాటోజీ త్రినాథరావు, సిహెచ్ తమ్మాయిరెడ్డి,కడవల రమణ, కండిపిల్లి వెంకటరమణ, సప్పరాంబాబు, కండిపిల్లి సత్యనారాయణ,కండిపిల్లి జోగారావు,బసరమాని శంకర్రావు, మాలకొండయ్య చౌదరి, ,కండిపిల్లి అప్పారావు,కరిట్ల శివ,,కండిపిల్లి రమణ, నాగల అప్పారావు, కండిపిల్లి సురేష్,కండిపిల్లి గురుమూర్తి,కండిపిల్లి సత్యారావు,మణికంఠ, తదితర గ్రామ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంగళవారం డిల్లీలో ఒప్పందం జరిగిన సందర్భంగా ఎం.వి.పి. కాలనీలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసం వద్ద.. భీమిలిలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఆనందోత్సాహాల మధ్య స్వీట్లు పంచుకుని, పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు.

# కురుపాం గురుకుల విద్యార్థినులకు మెరుగైన వైద్యం

### 65 మంది విద్యార్థినిలలో 59 మంది విద్యార్థినిలు డిశ్చార్జ్ - మంత్రి గుమ్మడి సంధ్యారాణి



విశాఖ సిటీ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్: కురుపాం బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న 65 మంది విద్యార్థినిలలో 59 మందికి పూర్తి ఆరోగ్యం చేకూరి కేజీహెచ్ నుండి డిశ్చార్జ్ అయినట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను మంత్రి కేజీహెచ్ లో పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవల గురించి కే జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆమే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో 146 మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారన్నారు. అస్వస్థతకు గురైన వారిలో 65 మంది బాలికలను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ లో చేర్పించామన్నారు. బాలికలు జాండీస్, జ్వరంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం కె జి హెచ్ లో చేర్పించడం జరిగిందన్నారు. కేజీహెచ్ లో మెరుగైన వైద్యం అందించడం ద్వారా 59 విద్యార్థినిలు పూర్తిగా కోలుకొని వారి ఇళ్లకు వెళ్లడం జరిగిందన్నారు. మరో 6 గురిలో ముగ్గురిని నేటి సాయంత్రం డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. మరో ముగ్గురిని పూర్తిగా కోలుకున్న తర్వాత డిస్చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న సమయంలో డ్రాయింగ్ పై ఆసక్తి కలిగించేందుకు విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలు మరియు డ్రాయింగ్ పెన్సులను సమకూర్చిన వైద్యాధికారులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. రాష్ట్రంలో ఉన్న హాస్టల్స్, ఏకలవ్య స్కూల్స్, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు, చిన్నచిన్న రిపేర్లు తదితర పనుల నిమిత్తం రూ. 90 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లుగా మంత్రి వివరించారు.

# ఐటీ విశ్వనగరంగా విశాఖ

**-గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం చారిత్రాత్మకం**

**-దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టు తెచ్చిన ఘనత చంద్రబాబు, లోకేష్ లదే -యువతకు 1.88 లక్షల ఉద్యోగాలు**

**: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఐటీ శాఖ మంత్రి లోకేష్ కృషితో ఐటీలో విశాఖ విశ్వనగరంగా మారబోతోంది. 30 ఏళ్లలో హైదరాబాద్ ఐటీ సాధించిన అభివృద్ధిని విశాఖ 10 ఏళ్లలోనే అందుకోబోతోంది. టీసీఎస్.. కాగ్నిజెంట్.. యాక్సెంచర్.. సిఫీ.. వంటి ఐటీ కంపెనీలను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు.. లోకేష్ కే దక్కుతుంది. రాబోయే 20 ఏళ్లలో విశాఖను ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ రీజియన్ గా చేయాలని వీరిద్దరూ కృత నిశ్చయంతో ఉన్నారు. చంద్రబాబు నాయుడు గారి విజన్ హైదరాబాద్ ను ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపింది. ఇప్పుడు విశాఖ వంతు వచ్చింది. ఐటీ కంపెనీ ఏదైనా విశాఖ వైపు మాత్రమే చూస్తుందంటే దానికి కారణం బాబు.. లోకేష్ ..మరోవైపు డేటా సెంటర్లకు విశాఖ కేరాఫ్ అడ్రస్ కాబోతోంది. మన సముద్ర తీరం.. ఇక్కడ అందుబాటులో ఉన్న వనరులు.. డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని ఆవిష్కరిస్తున్నాయి. 87 వేల కోట్లతో విశాఖలో ఏర్పాటు చేయనున్న 1 గిగాబైట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ కోసం ఢిల్లీ లో ఈరోజు గూగుల్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రపంచ చిత్రపటంపై విశాఖను అంతర్జాతీయ ఏఐ హబ్ గా ఆవిష్కరించనుంది. ఆసియాలో అతిపెద్ద గూగుల్ ప్రాజెక్టును విశాఖ తీసుకు రావడానికి అహర్నిశలు శ్రమించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి.. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి అభినందనలు. ముందుండి నడిపించిన ప్రధాని మోదీ కి.. కేంద్రమంత్రులు అశ్వనీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు. గూగుల్ డేటా సెంటర్ వల్ల అయిదేళ్ల (2028 – 32)లో రాష్ట్రానికి రూ. 10,518 కోట్ల స్థూల ఉత్పత్తి సమకూరడమే కాకుండా దశల వారీగా లక్షా 88 వేల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గూగుల్ సీఈవో సుందర్ పిచ్చయ్ ప్రకటించడం యువతకు గుడ్ న్యూస్. గూగుల్ క్లౌడ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ఏటా రూ. 9,553 కోట్ల చొప్పున 5 ఏళ్లలో రూ. 47,720 కోట్ల ఉత్పాదకత జరుగుతుందని అంచనా. సబ్ సీ విధానం ద్వారా భారత్ నుంచి 12 దేశాలను అనుసంధానం చేయడం విశాఖ స్థాయిని విశ్వవ్యాప్తం చేస్తుంది. హైదరాబాద్ కు మైక్రో సాఫ్ట్ లా.. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ గేమ్ చేంజర్ కాబోతోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం సహా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష అభివృద్ధి చూడొచ్చు. మధురవాడ ఐటీ పార్కులో సిఫీ ఇన్ఫినిటీ స్పేసెస్ ప్రతిపాదించిన 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ కు మొన్న లోకేష్ శంకుస్థాపన చేశారు. రూ. 1,500 కోట్లతో రెండు దశల్లో అభివృద్ధి చేయనున్న సెంటర్ వల్ల వెయ్యి మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. మరో వైపు టీసీఎస్ కూడా విశాఖలో భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఇంకా అనేక అంతర్జాతీయ కంపెనీలు డేటా సెంటర్ ప్రతిపాదనలతో ముందుకు వస్తున్నాయి. తొందర్లోనే విశాఖ అంతర్జాతీయ స్థాయి డేటా హెడ్ క్వార్టర్స్ గా అవతరించబోతోంది. మరోవైపు వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధమవుతుంది. విశాఖ అభివృద్ధి ముంబయి స్థాయిలో ఉంటుందనడంలో సందేహం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రంగాల్లో 12 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తుండగా.. అందులో 6 లక్షల కోట్లు ఒక్క విశాఖ పరిసర ప్రాంతాల్లోనే వస్తున్నాయని చెప్పడానికి ఆనందంగా ఉంది. దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన విశాఖ, ఐటీ రాజధానిగా.. ఏఐ హబ్ గా.. డేటా హెడ్ క్వార్టర్స్ గా.. ప్రఖ్యాతి తెచ్చుకొంది

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలోని జీవీఎంసీ వార్డుల్లో రూ. 100 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. భీమిలిలోని ప్రధాన రోడ్ల విస్తరణ పనులను తొందర్లోనే ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వార్డులో ప్రతిపాదించిన రోడ్లు, డ్రైయిన్లు, కల్వర్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**మత్స్యకారులకు బోట్ ఇంజన్ల పంపిణీ**

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద 10 ఔట్ బోట్ మోటార్స్ ను లబ్దిదారులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వేట సమయంలో మత్స్యకారులకు అండగా ఉంటూ వారి రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పి.వి. నరసింహం, లొడగల అప్పారావు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గంటా నూకరాజు, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, శాఖరి శ్రీనివాస్, కోరాడ రమణ, తాట్రాజు అప్పారావు, సరగడ అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కర్రి శ్రీనివాసరావు, దండి వెంకటేష్, పాసి త్రినాధ్ కుమార్, గరికిన కింగ్, మొల్లి లక్ష్మణరావు వాండ్రాసి అప్పలరాజు, గరే గురునాథ్, రెడ్డి సత్యం, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

**రగ్బీ పోటీలను ప్రారంభించిన గంటా**

ఎన్టీఆర్ భీమిలి ఫుట్ బాల్ స్టేడియంలో ఖేలో ఇండియా అస్మిత రగ్బీ లీగ్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.హర్షవర్ధన్ ప్రసాద్, రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా శాఖ అధ్యక్షుడు లలిత్ కుమార్, కార్యదర్శి కిషోర్, ఉపాధ్యక్షుడు నల్ల శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ మార్కెట్ కమిటీతో భేటీ**

అనంతరం భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, డైరెక్టర్లతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. మార్కెట్ యార్డు అభివృద్ధితో పాటు యార్డులో రైతుల అవసరాలకు అనుగుణంగా రైతు బజారు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## విద్యార్థుల భద్రత కోసం ప్రత్యేక తనిఖీలు

### – పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన ఆటోలపై చర్యలు



**: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అనకాపల్లి శారదా బ్రిడ్జ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో రెండు ఆటోలు పరిమితికి మించి స్కూల్ విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండగా ఆపి పరిశీలించగాఒక ఆటోలో 11 మంది విద్యార్థులు, రెండో ఆటోలో 13 మంది విద్యార్థులు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా పోలీసులు బిఎన్ఎస్ సెక్షన్ 125 ప్రకారం రెండు ఆటోలపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు సంబంధిత ఆటో డ్రైవర్ల లైసెన్సులను రద్దు చేయుటకు అనకాపల్లి ఆర్టీఓ కార్యాలయానికి పంపడమైనది. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్లక్ష్యాలకు భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆటో డ్రైవర్లు ను ఈ సందర్భంగా హెచ్చరించారు.

## విశాఖకు గూగుల్ డేటా సెంటర్

### – నర్సీపట్నంలో యువత సంబరాలు



**నర్సీపట్నం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో స్పీకర్ అయ్యన్న నివాసం వద్ద నియోజకవర్గం నుండి తరలివచ్చిన యువత సంబరాలు చేసుకున్నారు.విశాఖపట్నం నగరంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడితో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం రాష్ట్రానికి ఒక చారిత్రాత్మక పరిణామం కావడంతో. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, గూగుల్ సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం (ఎం ఓ యు ) కుదిరింది. ఈ చారిత్రాత్మక ఒప్పందం పట్ల నర్సీపట్నం యువత హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టును తీసుకురావడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు క్యాంపు కార్యాలయం వద్ద యువకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, లాలమురళీకృష్ణ, నలబెల్లి స్వామి. లంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ



**: ఎండిఓ మహేష్**

**రావికమతం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో ఎంపిక చేసిన 24 మంది పక్క గృహ లబ్ధిదారులకు సీలింగ్ ఫ్యాన్లు,ఎల్ఈడి బల్బులు ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు బుధవారం అందిస్తారని ఎండిఓ మహేష్ మంగళవారం తెలిపారు. 2021లో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 1207 మందికి పక్కా గృహాలు మంజూరైన విషయం తెలిసిందేనన్నారు. వీరిలో 914 మంది ఇల్లు పూర్తి చేసుకొని గృహప్రవేశం కూడా చేశారని తెలిపారు. ఈ లబ్ధిదారుల లో గుర్తించిన 24 మందికి ఒక్కొక్కరికి రెండు సీలింగ్ ఫ్యాన్లు రెండు ఎల్ఈడి బల్బులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు.. వీటిని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని ఎండిఓ మహేష్ వివరించారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

**: సీఐటీయూ**

**అచ్చుతాపురం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** విద్యుత్ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు అచ్చుతాపురం, కొండకర్ల సబ్ స్టేషన్ వద్ద కార్మికులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మండల కన్వీనర్ ట సోమనాయుడు మాట్లాడుతూవిద్యుత్ ఉద్యోగ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే అక్టోబర్ 14న వర్క్ టూ రూల్ మరియు 15 నుండి జరిగే సమ్మెలో విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్. వీనేట్, మీటర్ రీడర్స్, నాన్ రెగ్యులర్ ఉద్యోగులందరూ పాల్గొనాలని యుఇసిడబ్ల్యుయు(హెచ్-176, సిఐటియు) పిలుపునిచ్చింది కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనంచేసి రెగ్యులర్ చేయటం, జెఎల్ఎం గ్రేడ్-2లు, పీస్ రేట్ వర్కర్లు, స్టోర్ హమాలీస్ మరియు రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలపై యాజమాన్యంతో అనేకసార్లు చర్చలు, విజ్ఞాపన పత్రాలు, ధర్నాలు నిర్వహించాము. కానీ యాజమాన్యం, ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందనలేదని ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ప్రధానంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సంస్థలో విలీనంచేసి రెగ్యులరైజ్ చేయాలని, గ్రేడ్-2 జెఎల్ఎం లకు ఎపిఎస్ఇబి సర్వీస్‌రీల్స్ వర్తింపచేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ డిఎలు వెంటనే విడుదల చేయాలని, వయోపరిమితి వయస్సు పెంచాలని,



పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీస్ట్ వర్కర్లకు ఉద్యోగభద్రత కనీస వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు వర్కర్లకు 10 లక్షల గ్రాట్యూటీ, కోటి రూపాయల ఇన్సూరెన్స్, పాత పీఆర్సి ఎరియర్స్, జెఇ, జె., కన్వర్షన్స్ వేతనాలలో వ్యత్యాసం నివారించాలని, వన్ ఇండస్ట్రీ. వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ పాటించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 15 నుండి విద్యుత్ సంస్థలో జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాము. విద్యుత్ కార్మికులు మోహన్ ,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ కార్యాలయంలో అధికారులు సమావేశం ఏర్పాటు చేసిన

**: ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్ విజయకుమార్**

**అచ్చుతాపురం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో నియోజకవర్గ ముందస్తు ప్రణాళికలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ను రాబోయే రోజులలో ఎలా అభివృద్ధి చేయాలి అనే విషయంపై అధికారులకు దిశా నిర్దేశం చేసారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలనీ విజన్ యాక్షన్ ప్లాన్ టీమ్ ను ఆదేశించారు.వ్యవసాయ విభాగంలో అధునాతన సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం పి4 సర్వేపై వివరాలను అడిగి



తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## స్మశానం వద్ద డంపింగ్ యార్డ్ కు చెత్తను తరలిస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకున్న గ్రామస్తులు

**రావికమతం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో వివిధ వీధుల్లో ఉడ్చిన చెత్తను స్మశానం వద్ద డంపింగ్ యార్డుకు తరలిస్తుండగా సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ డంపింగ్ యార్డ్ లో వేసిన చెత్త తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో సమీపంలో వ్యవసాయ పాకలు వద్ద పశు వులు పెంపకానికి ఇబ్బందిగా ఉందని, స్మశానంలో అంత్యక్రియలు పాల్గొన్నవారు ఈ దుర్గంధం భరించలేక అసౌకర్యానికి గురవుతున్నారని పలువురు గ్రామస్తులు మండిపడ్డారు. హై స్కూల్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త వేస్తే కాలనీవాసులు అభ్యంతరం చెబుతున్నారని, స్మశాన వాటిక వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త పోస్తే రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వీధిలో సేకరించిన చెత్త ను ఎక్కడ పోయాలో తెలియజేయాలని పంచాయతీ సిబ్బంది గ్రామస్తులను ప్రశ్నించారు. గ్రామంలో ఖాళీగా ఉన్న స్థలాలు ఇంకా ఉన్నాయని అక్కడ చెత్తను పోయాలని గ్రామస్తులు సిబ్బందితో వ్యాగ్యుద్దానికి దిగేరు. ఈ విషయమే సూపర్ సర్పంచ్ మోది నాయుడు



విలేకరులతో మాట్లాడుతూ ఆవాసాలుకు దూరంగా ప్రభుత్వ స్థలంలోకి చెత్తను తరలిస్తున్నప్పటికీ గ్రామ ప్రజలు అభ్యంతరం చెప్పడం సరికాదు అన్నారు. పంచాయతీకి శాశ్వత డంపింగ్ యార్డ్ స్థలం లేనందున పారిశుధ్య పనులు తనకు తలనొప్పిగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.




## జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి



**సీతానగరం అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** స్థానిక సీతానగరం జూనియర్ కళాశాలను పార్వతిపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి వై.నాగేశ్వరరావు సందర్శించారు. ముందుగా కళాశాలలోని వసతులపై విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులకు సిలబస్, వీక్ ఎండ్ టెస్ట్ ల ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం రాయడం పట్ల వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక పరిశీలన, పిల్లల హాజరు, క్యాంపస్ క్లీనింగ్ త్రాగు నీరు పరిసరాలు పరిశుభ్రత పట్ల సూచనలు ఇవ్వడంతో పాటు సిఏఆర్, సిఎంఆర్, స్టాఫ్ రిజిస్టర్లు, అధ్యాపకుల డైరీలు నోట్సుతనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్.డాల్ నాయుడు. అధ్యాపకులు రామకృష్ణ, శాంతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు వ్యాపారవేత్తగా ఎదగాలి

### వాణిజ్య పంటల దిశగా రైతులు మొగ్గుచూపాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి రైతు ఒక వ్యాపారవేత్తగా ఎదగాలని, ఆ దిశగా అధిక రాబడి వచ్చే పంటలు, వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గుచూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. అంతర పంటలు వేయడం, ఖాళీగా ఉండే పొలం గట్ల మీద ఆకుకూరలు, పూలమొక్కల పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. పొలాల్లో అధిక ఆదాయం వచ్చే విత్తనాలు వేయాలని, వరికి బదులుగా అధిక ఆదాయం వచ్చే పంటల దిశగా రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. రైతులు మఖానా, ఓట్స్, క్వినోవా రైస్, బ్లాక్ రైస్ వంటివి వేసుకోవాలని సూచించారు. ప్రతి పంట మీద రైతుకు ఎక్కవ ఆదాయం వచ్చేలా డీపీఆర్ తయారు చేయాలని, ప్రతి రైతు వ్యాపారవేత్తగా ఎదిగేలా చొరవ చూపాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు కలెక్టర్ దిశా నిర్దేశం జారీచేశారు.మంగళవారం సాలూరు మండలంలోని మామిడిపల్లి ప్రాంతాన్ని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. అనంతరం సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన రైతులతో ముఖాముఖి లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి రైతులు సంప్రదాయ సేద్యం దిశగా అడుగులు వేయడం శుభ పరిణామమన్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 67, 000 ఎకరాల్లో సాంప్రదాయ సేద్యం చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఉద్యానవన పంటల్లో కూడా మంచి మార్పులు వస్తున్నాయని, ఈ ఏడాది జిల్లా అభివృద్ధిలో వ్యవసాయ, ఉద్యానవన రంగాలు కీలకపాత్ర పోషించనున్నట్లు వివరించారు. గతంలో కంటే ఈ ఏడాది మరింత ఎక్కువ వృద్ధిని మనం చూడబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి మంచిగా వర్షాలు కురవడం వలన పంటలు బాగా వచ్చాయని, కావున ఈ సంవత్సరం జిల్లా మరింత అభివృద్ధిని, ఆదాయాన్ని పొందుతుందని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సేంద్రియ రైతులు సాధించిన వృద్ధిని పరిశీలించేందుకు అందరూ రావడం జరిగిందని అన్నారు. ఇక్కడి రైతులు చాలా ఆదర్శవంతంగా వ్యవసాయం చేస్తున్నారని, సంప్రదాయ పద్ధతుల్లో పంటల్ని పండించడమే కాకుండా అంతర్ పంటలపై కూడా మంచి అవగాహన ఉందని కితాబిచ్చారు. అలాగే పొలం గట్ల పైన కూడా అనేక రకాలైన కూరగాయల్ని, పూలమొక్కల పంటలను సాగుచేసి చాలా ఉన్నతంగా ఆలోచన చేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రైతుకు లాభం చేకూర్చాలంటే వాణిజ్య పంటల గురించి,అధిక రాబడి తెచ్చే పంటలపై అవగాహన ఉండాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖకు సూచించడం జరుగుతోందని తెలిపారు. ప్రతి పొలం మీద పంటలను సాగు చేయడం ద్వారా రైతుకి పెట్టుబడి పోనూ, అధిక రాబడి వచ్చేలా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించామని అన్నారు.ప్రతి రైతుకు అధిక లాభాలు వచ్చే పంటలు, బహుళ పంటలు, అంతర్ పంటలు, ఎరువులు, కెమికల్స్ వినియోగించకుండా సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేసి, ఆ రైతు ఒక మంచి లాభదాయకమైన వ్యవసాయ వ్యాపారంగా చేస్తూ, తన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకునేలా వ్యవసాయ శాఖకు సూచనలు చేశామన్నారు. ఇక్కడ పొలాలు అరటి, చెరకు, వరి, మొక్కజొన్న పంటలకు అనుకూలమని, దీన్ని సంప్రదాయ సేద్యం చేయడం ద్వారా మరింత మెరుగైన ఆదాయం ఆర్జించవచ్చని అన్నారు. చెరుకు రసానికి వీలుగా మోడల్ గా తీసుకువస్తే రైతులకు మరింత ఎక్కువ లాభం ఉంటుందన్న విషయాన్ని గమనించడం జరిగిందని తెలిపారు. నాటు చెరకు కాకుండా ఈ కాలానికి తగ్గట్టుగా మేలు రకమైన విత్తనాలని వేయించడానికి చర్యలు తీసుకోమని చెప్పి సూచించడం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం వ్యవసాయ, ఉద్యానవన పంటల ఆధారిత జిల్లా అని, వ్యవసాయ, ఉద్యానవన రంగాలు జిల్లా అభివృద్ధిలో కీలకపాత్రను పోషించనున్నాయని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి టి.సంతోష్ కుమార్, మండల అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీపీ



**పాచిపెంట, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీపీ బి. ప్రమీల మంగళవారం సందర్శించారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు సురక్షిత త్రాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రస్తుతం ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైనప్పటికీ కనీసం దాన్ని పట్టించుకున్న పరిస్థితులు లేవన్నారు. కలుషిత నీరు కారణంగా ఇటీవల కురుపాంలో గిరిజన విద్యార్థులు మృతి చెందిన సంఘటనను ఆమె గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు రాకముందే మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ స్పందించి పాచిపెంట మండలంలో ఎక్కడెక్కడ అయితే ఆర్వో ప్లాంట్‌లు నిరుపయోగంగా ఉన్నాయో వాటికి తక్షణమే మరమ్మత్తు పనులు చేపించి సురక్షిత త్రాగు నీరుని విద్యార్థులకు అందజేయాలన్నారు. ఎంపీపీ వెంట వైస్ ఎంపీపీ మీసాల నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రజా సంస్థల పరిష్కారంలో ఆలసత్వం వహించరాదు

### ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి : పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి





**మక్కువ, అక్టోబర్ 14,(మేజర్ న్యూస్) :** ప్రజలకు పారదర్శకమైన సేవలను అందించాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి అన్నారు. మంగళవారం మక్కువ తాహశీల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , ఎఫ్‌పి షాప్‌లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూకు సంబంధించిన సమస్యలు, ప్రజల అభ్యర్ధనలు, భూమి పత్రాల పరిష్కార ప్రక్రియ, సేవల నాణ్యత తదితర అంశాలపై అలసత్వం వహించరాదని ఆదేశించారు. ప్రజలకు సమయానుసారంగా, పారదర్శకమైన సేవలు అందించాలని, ప్రతి ఫిర్యాదు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో మక్కువ, తహశీల్దార్ కె భరత్ కుమార్‌తో పాటు వైద్య అధికార, సిబ్బంది సబ్ కలెక్టర్ వెంట ఉన్నారు.

## నేడు తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు

– హుండీలు లెక్కింపులో భక్తులు,సేవకులు పాల్గొనాలి

– దేవస్థానం ఈవో వి.వి.సూర్యనారాయణ



**గరుగుబిల్లి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగా వళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి మరియు కోదండ రామస్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమంను బుధవారం చేపట్టనున్నామని దేవ స్థానం కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.శ్రీవెంకటేశ్వర స్వామి మరియు శ్రీకోదండరామ స్వామి ఆలయాల్లోని హుండీల్లో భక్తులు కానుకల రూపంలో నుంచి వచ్చిన ఆదాయంను లెక్కింపు చేపట్టనున్నామని పేర్కొన్నారు. గ్రామపెద్దలు,దేవాదాయశాఖ అధికారులు, ట్రస్టు సభ్యులు సమ క్షంలో తెరిచి లెక్కించడం జరుగు తుందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు.హుండీలు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనే భక్తులు మరియు సేవకులు తప్పనిసరిగా తెల్లని పంచె మరియు తెల్లని బని యన్ ధరించి పాల్గొనాల్సి ఉందని పేర్కొన్నారు.

## భవన నిర్మాణ సామాగ్రిపై పన్ను తగ్గింపుతో
# ఉపాధి అవకాశాలు పెరుగుతాయి



**బాడంగి, అక్టోబర్ 14, (మేజర్ న్యూస్) :** జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా బాడంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంబంగి రామకృష్ణ మంగళవారం భవన నిర్మాణ కార్మికులను వారి పని ప్రదేశాల్లోనే కలుసుకుని, తాజా జీఎస్టీ సంస్కరణలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగ అభివృద్ధి కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు 28 శాతం ఉన్న పన్నును 10 శాతానికి తగ్గించడం వలన భవన నిర్మాణ సామాగ్రి ధరలు గణనీయంగా తగ్గాయి. దీని ఫలితంగా నిర్మాణ రంగం చురుకుదలతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయి" అని తెలిపారు. కార్మికులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, "మా జీవనోపాధికి మేలు చేసే ఈ సంస్కరణలు తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వానికి మేము రుణపడి ఉంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెపువలసలో పలుపత్ర ద్రావణం తయారీపై రైతులకు అవగాహన




**బాడంగి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** వీరసాగరం యూనిట్ గూడెపువలస గ్రామంలో మంగళవారం రైతుల సమక్షంలో 200 లీటర్ల పలుపత్ర ద్రావణం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్య నారాయణ ఆధ్వర్యంలో తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు పత్ర ద్రావణం తయారీ విధానం, ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ ద్రావణం చీడపీడలు, తెగుళ్లను నివారించి పంట ఎదుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు. వరి పొలంలో ఎల్లో ప్లేట్స్ కూడా వారు అమర్చడం జరిగింది ఈకార్యక్రమంలో ఐసిఆర్‌పి టి.రామలక్ష్మి, ఎస్.కె. విశ్వనాథరాజు, పి.బాలరాజు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు వివోఏల సంఘం సిఐటియులో చేరిక




**బాడంగి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం సిఐటియులో మంగళవారం విలీనమైంది. ఈ సందర్భంగా ఈ జనరల్ బాడీ సమావేశం స్థానిక ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో జరిగింది బాడంగి మండలం నూతన కమిటీని 8 మంది సభ్యులతో ఏర్పాటుచేశారు. నూతన కమిటీని సిఐటియు మండల కన్వీనర్ ఏ.సురేష్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏ. సురేష్ మాట్లాడుతూ, "వెలుగు గ్రామ సేవకులుగా పనిచేస్తున్న వివో ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. వారికి ఉన్న పని ఒత్తిడి తగ్గించి, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి" అని కోరారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపివేయాలి. కనీస వేతనాలు, హెచ్.ఆర్. పాలసీ అమలు చేయాలి. బకాయి వేతనాలు చెల్లించాలి. నాణ్యతైన 5జిఫోన్లు అందించాలి. ఆన్లైన్ పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

# మండలానికి 36 డియస్‌సి పోస్టులు

### ఎంఇఓలు చంద్రశేఖర్, ధర్మ శ్రీనులు వెల్లడి.!



**మెరకముడిదాం అక్టోబరు 14 మేజర్ న్యూస్ :** మండలానికి 36 డిఎస్సి ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కావడంపై మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొందరు తల్లిదండ్రులు స్పందిస్తూ, ఉపాధ్యాయులపై తమకున్న గౌరవాన్ని చాటి చెప్పారు. గురువును మించిన దైవం లేదు. అలాంటి ఉపాధ్యాయుడు ను కేవలం చదువును నేర్పించే గురువు గానే చూడకూడదు. వారి జ్ఞానాన్ని, నైపుణ్యాలను విద్యార్థులకు అందించేవారి గానూ,,విద్యార్థులను విమర్శనాత్మకంగా ఆలోజింప జేసేవారి గానూ ఉపాధ్యాయులను చూడాలని తమ మనసులోని మాటను వెలిబుచ్చారు. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం కలిగేలా చేసేదే తల్లి, దండ్రులు తరువాత ఆ శక్తి ఉపాధ్యాయునికే ఉందన్నారు. ఇదిలా ఉండగా ఈ రోజు 36 మంది ఉపాధ్యాయులును మండలానికి కేటాయించడం విద్యార్థులకు శుభ పరిణామముగా భావించాలని మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్, ధర్మ శ్రీనులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025 సంవత్సరం డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో మెరకముడిదాం మండలానికి 36 ఉపాధ్యాయ పోస్టులు మంజూరు అయినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు 36 మంది మంగళవారం మండలంలో జాయిన్ అయినట్లు తెలియజేశారు. ఈ పోస్టులు ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు మంజూరు అయ్యాయన్నారు. మండలానికి మంజూరు కావడిన పోస్టులు వివరాలు ఇలా ఉన్నాయి. భౌతిక శాస్త్రం 6, సోషల్ స్టడీస్ 8, హిందీ 5, గణితం 2, ఇంగ్లీష్ 3, జీవ శాస్త్రం 4, తెలుగు 1, పిడి 3, యస్ జి టి 4 చొప్పున మంజూరు అయినట్లు తెలిపారు. నూతనంగా జాయిన్ అయిన ఉపాధ్యాయులు మండలం లోని పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని, విద్యార్థుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల, సహచర ఉపాధ్యాయులతో సత్ప్రవర్తన తో నడుచుకుంటామని ప్రమాణ పత్రం జేసినట్లు ఎంఈఓ లు చంద్రశేఖర్, ధర్మ శ్రీ నులు తెలిపారు.

### ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలపై
# అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి : ఆర్డీవో రామ్మోహనరావు




**బొబ్బిలి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలపై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని బొబ్బిలి ఆర్డీవో జెవివి రామ్మోహనరావు తెలిపారు. ఉమ్మ మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి జెవివి రామ్మోహన్ రావు బొబ్బిలి వారి అధ్యక్షతన పిసి మరియు పి.ఎన్.డి.టి. చట్టం అమలుపై డివిజనల్ స్థాయి వైద్యాధికారులతో సదరు చట్టం అమలుపై తీసుకుంటున్న చర్యలు ప్రస్తుతం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రస్తుత సంఘంలో నెలకొని ఉన్న పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలు వంటి వివిధ సామాజిక కారణాల దృష్ట్యా కడుపులో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలిస్తే చాలు గర్భస్రావాలు చేయించుకోవడం విపరీతంగా పెరిగిపోయింది. అందుకే ప్రభుత్వం 0-6 సంవత్సరాలు బాలికల లింగ నిష్పత్తిని పెంచడానికి లింగ నిర్ధారిత పరీక్షల నిరోధ) చట్టం ను కఠినంగా అమలు చేయడం ద్వారా లింగ నిర్ధారిత ఆడ శిశువుల భ్రూణ హత్యలు నిరోధించుటకు ఈ చట్టం ప్రాధాన్యతను ఇస్తుంది అని అలాగే అంతర జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 12 వ తేది నుండి 18 వ తేది వరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ అధికారి బొబ్బిలి, డా. సంతోషి కుమారి, డా. సంధ్య -చిన్నపిల్లల వైద్య నిపుణులు బొబ్బిలి ఏఎస్ఐ. బి.వి. స్వామి శ్రీమతి రామకుమారి మరియు సుబ్బా లక్ష్మి, సుపెర్విస్ సుపర్వైజర్, వి. చిన్నతల్లి డెమో, ఎం. చాముండేశ్వరి హెల్త్ ఎద్యుకేటర్ మరియు పవన్ ఆశిష్ మానిటరింగ్ కన్సల్టెంట్ డెమో సెక్షన్ నుండి పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల నిరసన ప్రదర్శన




**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 14: మేజర్ న్యూస్ :** ఆలిండియా బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ), స్టేట్ ఫెడరేషన్స్ ఆధ్వర్యంలో అలిండియా ప్రైవేట్ బ్యాంకు యూనియన్స్ సెల్ పిలుపు మేరకు, దేశంలో ఉన్న ప్రైవేట్ బ్యాంకు యాజమాన్యాలు ఉద్యోగుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు సరిగా లేనందున దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ బ్యాంకుల ముందు నిరసన కార్యక్రమాలు జరిగాయి. దీనిలో భాగంగా విజయనగరంలో మంగళవారం సాయంత్రం లైన్స్ క్లబ్ దగ్గర గల ఫెడరల్ బ్యాంక్ బ్రాంచి వద్ద విజయనగరం బ్యాంక్ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విజయనగరం బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటి ప్రెసిడెంట్ బి వి ప్రసాద్, సెక్రటరీ మురళీ శ్రీనివాస్, కోటక్ మహింద్ర బ్యాంకు నాయకులు మురళి, ఫెడరల్ బ్యాంక్ నాయకులు విష్ణు , కెవిబి బ్యాంక్ నాయకులు శర్మ, నాగభూషణరావు, అశోక్ నాయక్, హరి, మనోజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట వలస గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం: పాల్గొన్న ఏఓ శ్యాం సుందర్



**బొబ్బిలి, అక్టోబర్ 14: మేజర్ న్యూస్ :** మండలంలోని మెట్టవలస గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు ఆద్వర్యం లో జరిగింది. ఇందులో భాగంగా మెట్టవలస గ్రామ పరిధిలో గల మొక్కజొన్న మరియు వరి పంటలను పరిశీలించడం జరిగినది. ప్రస్తుతం రైతులు మొక్కజొన్న రైతులు పంటను కోసి వాటి నూర్పిడి పనులలో బిజీగా ఉండడం గమనించి వాతావరణ శాఖ సూచనలు ప్రకారం రాబోయే రెండు మూడు రోజులు కూడా అక్కడక్కడ సాధారణ నుంచి భారీ వర్షాలు పడడానికి అవకాశం ఉన్నది కాబట్టి మొక్కజొన్న రైతులు పంట కోసిన వెంటనే వర్షానికి తడవకుండా జాగ్రత్త తీసుకోవడం అదేవిధంగా తడిసిన కండెలను మొక్క మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకున్నచో తడిచిన కండలు పాడైపోకుండా రక్షణ కల్పించొచ్చని రైతులకు సూచించడం జరిగినది. అదేవిధంగా వరి పంటపై ప్రస్తుత పరిస్థితిలో గోడ తెగులు దోమ వంటి వాటి నుండి రక్షణకు తీసుకోవలసిన చర్యల కోసం వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కె.రామారావు పాల్గొన్నారు.

# వలస పక్షులకు వైసీపీలో స్థానం లేదు

## – అభివృద్ధి, సంక్షేమంపై జనసేన చేసిన సవాల్‌కు వైకాపా సిద్ధమంటూ నాయకుల ప్రతి సవాల్

## – విలేకరుల సమావేశంలో జనసేన నాయకుల విమర్శలను తిప్పికొట్టిన మండల వైకాపా నాయకులు



**పూసపాటిరేగ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వంలో బడ్డుకొండ అప్పలనాయుడు ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో పదవులు అనుభవించి ఎన్నికల తర్వాత జనసేన పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న లోకం నాగ మాధవి సమక్షంలో వలస పక్షులకు తిరిగి వైకాపాలో స్థానం లేదని వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు తీవ్ర స్వరంతో విమర్శించారు. పూసపాటిరేగ వైకాపా మండల కేంద్ర కార్యాలయంలో వైకాపా మండల అధ్యక్షులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు అల్లాడ రమేష్, మండల యువజన అధ్యక్షుడు మహంతి శ్రీనివాసరావు, వైకాపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మహంతి జనార్ధన రావు, లక్ష్మణరావు, ఎల్లం నాయుడులతో కలిసి విలేఖరుల సమావేశాన్ని మంగళవారం జరిగింది. ఇటీవల ఈనెల 11న జనసేన నాయకులు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు మాట్లాడుతూ వైకాపా పార్టీ అండదండలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బడ్డుకొండ అప్పలనాయుడు సహాయ సహకారాలతో సర్పంచులుగా ఎన్నికై పదవుల అనుభవించి శాసన సభ ఎన్నికల తర్వాత జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమక్షంలో చేరిన వలస పక్షులకు మాజీ ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడు విమర్శించే స్థాయి ,అర్హత జనసేన నాయకులకు లేదన్నారు. బడ్డు కొండ అప్పలనాయుడు ఎమ్మెల్యేగా ఉన్న వైకాపా ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు గాని, అభివృద్ధి గాని ఆగని విషయాన్ని జనసేన నాయకులు గుర్తించుకోవాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో, తాజాగా కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన ,సంక్షేమ అభివృద్ధి పాలనపై జనసేన నాయకులు చేసిన సవాల్‌కు ప్రతి సవాల్‌గా స్వీకరిస్తున్నట్లు ఈ సందర్భంగా అప్పలనాయుడు సిద్ధంగా ఉన్నామన్నారు. తాము చేసిన అభివృద్ధి పైనే రానున్న స్థానిక సంస్థలకు రిఫరెండంగా భావిస్తున్నట్లు, అందుకు జనసేన నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. జనసేన నాయకులు అభివృద్ధి సంక్షేమంపై విసిరిన సవాల్ కు వైకాపా పార్టీ సిద్ధంగా ఉందని, అందుకు తేదీ, వేదిక జనసేన పార్టీ నాయకులు నిర్ణయిస్తే, విలేకరుల సమక్షంలో స్వీకరించేందుకు సిద్ధమన్నారు. మండల వైకాపా యువజన అధ్యక్షులు మహంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాపాలో ఎమ్మెల్యేగా ఉన్న బొడ్డు కొండ అప్పలనాయుడు హయాములో పదవులు అనుభవించి, జనసేన పార్టీలో చేరిన పతివాడ శ్రీనివాసరావు చేసిన విమర్శలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పతివాడ శ్రీనివాసరావు తండ్రి బొత్స కుటుంబంతో సన్నిహితంగా లేరా అని పతివాడ శ్రీనివాసరావును ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును విమర్శించే స్థాయి, అర్హత పతివాడ శ్రీనివాసరావుకు లేదన్నారు. గతంలో ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడు ఉండబట్టే పతివాడ శ్రీనివాసరావు భార్యకు ఎంపీటీసీతో పాటు సర్పంచుల పదవుల తో పాటు కుమిలి సొసైటీ అధ్యక్షుడిగా పదవి అనుభవించిన విషయాన్ని గుర్తు చేశారు.

ఇప్పుడు జనసేన పార్టీలో ఉన్న పతివాడ శ్రీనివాసరావుకు కుమ్మరి సొసైటీ అధ్యక్ష పదవి గాని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయిన ఇచ్చారా అని ప్రశ్నించారు. వైకాపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మహంతి జనార్ధన రావు మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలిస్తే 100 ర రోజుల్లో 100 పరిశ్రమలు తెస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మాధవి ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలన్నారు. 9 00ఎకరాల్లో పరిశ్రమను ఏర్పాటు చేసిన మాధవి ఎవరికైనా ఉపాధి చూపించారా అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఎన్నికల ముందు వాలంటీర్లుగా ఏర్పాటు చేసుకున్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తర్వాత వారిని తొలగించి ఉపాధి లేకుండా చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కోట్ల రఘు కోట్లు రఘుగా జనార్ధన్ రావు అబివర్ణించారు. చిన్న పంచాయతీ అయినప్పటికీ రియల్ ఎస్టేట్ అభివృద్ధికే 40 ఫీట్ రోడ్లు వేస్తున్నట్లు ఈ సందర్భంగా విమర్శించారు. మండల వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి పంచాయతీకి సచివాలయాలను ఏర్పాటు చేసి కోటి రూపాయలు మేరా నిధులతో అభివృద్ధి చేసిన విషయం జనసేన నాయకులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. వైకాపా పరుగుతో హయాంలో గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి కోటి నిధులతో గ్రామ సచివాలయ భవనాలతో పాటు రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, పాలసీతలి కరణ కేంద్ర భవనాలు నిర్మించి ప్రజలకు సేవలు అందించిన విషయాన్ని జనసేన నాయకులు గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల రామకృష్ణ, సురేష్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

## – విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం క్రైమ్, అక్టోబరు 14, మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు, ప్రమాదాలు జరగకుండా బాణసంచా నిల్వ ఉంచే గోడౌన్లు, విక్రయించే లైసెన్సు షాపులు, తాత్కాలిక బాణసంచా విక్రయ షాపుల వద్ద వ్యాపారులు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు, రక్షణ చర్యలు చేపట్టే విధంగా తనిఖీలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. బాణసంచా విక్రయించేందుకు విక్రయదారులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి తాత్కాలిక అనుమతులు పొందాలన్నారు. తాత్కాలికంగా బాణసంచా విక్రయాలు చేపట్టే వ్యాపారులు తమ తాత్కాలిక షాపులను నివాస ప్రాంతాలకు, ఆసుపత్రులకు దూరంగా ఉండే విధంగాను, పట్టణ, గ్రామ శివార్లలోని బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే షాపులు ఏర్పాటు చేయాలన్నారు.

షాపుల మధ్య తప్పనిసరిగా 15మీటర్ల నిర్ధిష్ట దూరం ఉండాలన్నారు. బాణసంచా అనుమతులు ఉన్న షాపుల నుండి మాత్రమే తాత్కాలిక లైసెన్సులు పొందిన విక్రయదారులు బాణసంచాను కొనుగోళ్ళు చేయాలన్నారు. షాపుల వద్ద ప్రమాదాల నియంత్రణకు ఇసుక బస్తాలు, నీటి టబ్బులు, ఫైర్ నియంత్రికలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. షాపుల వద్ద ఎక్కువ మంది వ్యక్తులు గుంపులుగా ఉండి ఒకేసారి కొనుగోలు చేయకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదాల నియంత్రణకు చేపట్టాల్సిన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న వస్తువులు, దగ్గరలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు, హెచ్చరికలతో కూడిన బోర్డులను, ప్లెక్సీలను తాత్కాలిక షాపుల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. మనుష్యులు ప్రయాణించే

వాహనాల్లో బాణసంచాను రవాణ చేయకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండే మెటీరియల్తో మాత్రమే అనగా ఆస్బెస్టాస్, జి.ఎస్.రేకులతో తాత్కాలిక షాపులను ఏర్పాటు చేసుకోవాల న్నారు. బాణసంచా విక్రయాలు, నిల్వలు ఉంచే షాపులు, గోడౌన్లు వద్ద వెలుగు ఉండేవిధంగాను, లోవలకు, బయటకు వెళ్ళేందుకు వేర్వేరు ద్వారాలు ఉండే విధంగా చూడాలన్నారు. గోడౌన్లులో సురక్షితమైన వైరింగు, ఫైర్ అలారమ్స్ ఉండే విధంగా షాపు యజమానులు చర్యలు చేపట్టే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షాపు యజమానులు బాణసంచా విక్రయించే షాపులు, నిల్వ ఉండే గోడౌన్లు, తాత్కాలిక షాపుల వద్ద ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలని, లైసెన్సులో అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. తాత్కాలిక లైసెన్సుల గడువు ముగిసిన తరువాత మిగిలిన బాణసంచాను నిబంధనలకు అనుగుణంగా రూపొందించిన గోడౌన్స్లోనే భద్రపర్చుకోవాలని, జనావాసా ల్లోను, ఇండ్లలోను భద్రపర్చవద్దన్నారు. నిబంధనలు, భద్రత ప్రమాణాలను అతిక్రమించిన వారిపైన, జనావాసాల్లో బాణసంచాను భద్రపర్చిన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.

# సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌తో ప్రజలకు భారీ మేలు

## – కొల్లి అప్పలనాయుడు



**బాడంగి, అక్టోబర్ 14 (మేజర్ న్యూస్) :** 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పథకంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు విపరీతమైన లాభం కలుగుతుందని కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఓ సందర్భంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, సూపర్ సిక్స్ పథకాల మాదిరిగానే ఈ జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరగబోతుందని తెలిపారు. సుమారు రూ.8 వేల కోట్ల వరకు రాష్ట్ర ప్రజలకు ఆదా కాగలదని చెప్పారు. ఈ సంస్కరణలు ఎంఎస్ఎంఈ రంగానికి ఊతమివ్వడంతోపాటు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు తోడ్పడతాయని పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం లభించడంతో 'మేక్ ఇన్ ఇండియా' ఆవిష్కరణకు బలం చేకూరుతుందని తెలిపారు. నిత్యావసర సరకులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఔషధాలు, విద్యా సామగ్రి, వస్త్రాలు, వ్యవసాయ ఉపకరణాలు వంటి పలు రంగాల్లో పన్నులు తగ్గడంతో ప్రజలకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని అప్పలనాయుడు అన్నారు. అభివృద్ధి, పొదుపు రెండూ ఒకే దారిలో సాగుతాయని వ్యాఖ్యానించారు. జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 16న కర్నూలులో 3 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా కూటమి నేతలు హాజరవుతారని తెలిపారు.

# సస్య రక్షణతోనే అధిక దిగుబడులు

## – ఆత్మ పిడి ఆర్.శ్రీనివాసరావు వెల్లడి



**పూసపాటిరేగ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** వరి పంటలో యాజమాన్య పద్ధతులను పాటించినప్పుడే పంట దిగుబడులను సాధించవచ్చునని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్ శ్రీనివాసరావు అన్నారు. వరి, మొక్కజొన్న పంటల యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయ అధికారిని నీలిమ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కుమిలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరి పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త తేజస్వి రావు మాట్లాడుతూ వరిపంట పాలు పోసుకునే దశలో ఉందని ఈ సమయంలో తెగిళ్ల భారీ నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పాము పొడ, ఆకు ముడత వంటి తెగిళ్ళ భారీ నుంచి రక్షించుకోనే ఎందుకో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులుకి అవగాహన కల్పించారు. మొక్కజొన్న తెగిళ్ళ తో పాటు కత్తెర పురుగు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మరిడి మాంబ ఆలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు



**కొత్తవలస, మేజర్ న్యూస్ :** పట్టణంలో ని కొత్తవలస గ్రామ దేవత మరిడిమాంబ ఆలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి సేవ పీఠం గురుస్వామి డబ్బాలు స్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మరిడిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అయ్యప్ప స్వామి శరణు ఘోష పాడుకుంటూ అమ్మవారికి కర్పూర హారతి వెలిగిస్తూ స్వాములు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు ఈ ప్రత్యేక పూజలు దేముడు స్వామి పంతులు శ్రీను. ఆకుల శ్రీను. కార్పెంటర్ శ్రీను. రాజు.నాగ సత్యనారాయణ భవిరి శెట్టి సూరిబాబు.మరికొంత మంది స్వాములు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలి

**– శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ**



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 14: మేజర్ న్యూస్ :** 15 అక్టోబర్ 1966 విశాఖ ఉక్కు ఆంధ్రులకు హక్కు ఉద్యమం 59 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత దళిత సామాజిక వర్గం చెందిన తాడికొండ మాజీ ఎమ్మెల్యే తమనంపల్లి అమృతరావు స్ఫూర్తిని కొనసాగించాలని, తెలుగుదేశం జనసేన, బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని, అంబేద్కర్ రైట్స్ ఫోరమ్, ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 16 ఆగస్టు 2025న విశాఖ స్టీల్ ప్లాంట్ 32 విభాగాలను ప్రైవేటీకరణకు టెండర్ పిలవడం, 16 జనవరి 2025 స్టీల్ ప్లాంట్ కు ప్రైవేటీకరణ భాగంగా 11440 కోట్ల ప్యాకేజీ, చివరికి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 32 మంది ప్రాణత్యాగం చేసిన అమరవీరులను విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ద్వారా కూటమి ప్రభుత్వం అవమానపరుస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రైట్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు భానుమూర్తి, ప్రతినిధులు పిడకల ప్రభాకర్ రావు, ధారాన వెంకటేష్, డోల కోటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు , జామి కృష్ణ, చంద ఉమామహేశ్వరరావు, వంక చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బేబీ నాయన



**బాడంగి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** మండలంలోని వాడాడ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వనుము తౌడమ్మ ప్రమాదవశాత్తు మరణించడంతో, పార్టీ సభ్యత్వ భీమా కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి. ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) , బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు తో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మెన్ తెంటు లక్ష్మునాయుడు లు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త కుటుంబాన్ని తమ కుటుంబంగా భావిస్తూ, టీడీపీ గౌరవ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చిందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పీఏసీఎస్ చైర్మన్ లచ్చుపతుల సత్యం, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత ప్రదేశాల వద్ద దాడులు చేయాల్సిందే

**– అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఫోర్స్‌మెంట్ రామచంద్రరావు**



**భోగాపురం, అక్టోబర్ 14: మేజర్ న్యూస్ :** అనుమానిత ప్రదేశాల వద్ద మద్యం సేవించడం గాని, అల్లర్లకు పాల్పడే విధంగా రెచ్చగొట్టే ధోరణలు చేసిన వారిపై చర్యలకు వెనకాడేదే లేదని ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు అన్నారు. మంగళవారం భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సీఐ, ఎస్ఐ సిబ్బందితో నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశంలో పలు అంశాలను వెల్లడించారు. ప్రజలుకు నాణ్యమైన మద్యం అందించే క్రమంలో మద్యం దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి సాంపి ల్స్‌ను తీసి విశాఖపట్నం రీజనల్ లేబరేటరీకి పంపించాలన్నారు. అక్రమ మద్యం గురించి అన్ని అనుమానిత ప్రదేశాల వద్ద దాడులు నిర్వహించి ఎప్పటికప్పుడు వాహనాలు తనిఖీలు, రూట్ వాచ్ లు చేయాలని వారికి ఆదేశించారు. వినియోగదారులందరూ మద్యం షాపుల నుండి విక్రయిస్తున్న మద్యం నాణ్యమైనదా కాదా తెలుసుకోవడానికి మీ మొబైల్లో ప్లే స్టోర్ నుండి AP EXCISE SURAKSHA APP డౌన్లోడ్ చేసుకొని నేరుగా చెక్ చేసుకోవచ్చన్నారు. సమావేశంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

# విశాఖను ప్రపంచ పటంలో నిలబెట్టిన చంద్రబాబు

**– గూగుల్ రాకతో విశాఖ ప్రతిష్ట మరింత పెరిగింది – బుడా చైర్మెన్ తెంటు లక్ష్మునాయుడు**



**బాడంగి, అక్టోబర్ 14 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే శక్తి గల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు అన్నారు. విశాఖకు ప్రపంచప్రసిద్ధ గూగుల్ సంస్థ రానుండడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం బాడంగి బుడా గెస్ట్ హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలను తీసుకువచ్చి హైదరాబాద్‌ను హైటెక్ సిటీగా మార్చిన దూరదృష్టి నాయకుడు చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. అదే దిశగా ఇప్పుడు విశాఖకు గూగుల్‌ను తీసుకురావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందన్నారు. రాష్ట్రాభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఇటీవల అమరావతిలో "క్వాంటం వ్యాలీ"ని ప్రారంభించి, ఇప్పుడు విశాఖకు గూగుల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థను తీసుకురావడం ప్రభుత్వం ప్రణాళికాబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడుల కంటే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం 16 నెలల్లోనే రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం గర్వకారణమన్నారు. ఫలితంగా సుమారు 10 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని వివరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నేతృత్వంలో దిగ్గజ కంపెనీలకు ఆంధ్రప్రదేశ్‌లో సులభమైన అనుమతులు, ప్రోత్సాహక విధానాలు అందించడమే ఈ విజయం వెనుక ఉన్న ప్రధాన కారణమని తెంటు లక్ష్మునాయుడు అన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున దిగ్గజ కంపెనీలను తీసుకొని వచ్చి యువతకు ఉచిత నైపుణ్యత పై శిక్షణ ఇస్తూ లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల తరఫున యువత తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ కు ఈ సందర్భంగాతెంటు ధన్యవాదాలు తెలిపారుఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, బాడంగి పిఎస్ఎస్ చైర్మన్ ఎల్.సత్యం, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాట్యం ఓ విశ్వభాష ..నాట్యవేదం జీవన నాదం : డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి




**విజయనగరం టౌన్, అక్టోబరు 14, మేజర్ న్యూస్ :** నాట్యం ఓ విశ్వభాష అని నాట్యవేదం జీవన నాదమని, సర్వశాస్త్ర సుసంపన్నమైనదని, సర్వశిల్ప చైతన్య ప్రవర్తకమని విజయనగరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. నృత్యం భాషకు అతీతమైందని, తమ లయబద్ధమైన కదలికలతో విన్యాసాలతో చిన్నారులు తమ నాట్యంతో మహాద్భుతమైన అనుభూతిని కలిగించారని అన్నారు. చిన్నారుల నృత్యాలు మది మదినీ పులకింపచేసాయి. ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన సాంస్కృతిక ఉత్సవం మధుర అనుభూతిని కలిగించింది. ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో అందెలు పిలిచిన అలికిడిలో అనే పేరుతో జరిగిన జిల్లా స్థాయి నృత్య ఉత్సవంలో 16 డాన్స్ స్కూల్స్ నుండి సుమారు 400 మంది విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య , కుసుమంచి ఫౌండేషన్, వనితా వాకర్స్ క్లబ్ (ఫోర్ట్) సంయుక్తంగా గురజాడ పాఠశాలలో నిర్వహించిన నృత్య ఉత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమాన్ని మహారాజా ప్రభుత్వసంగీత నృత్య కళాశాల ప్రాచార్యులు డాక్టర్ మండపాక నాగలక్ష్మి, వరలక్ష్మి త్యాగరాజ సంగీత కళాశాల వ్యవస్థాపకులు లక్ష్మి రామదాసు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన నృత్య ఉత్సవంలో మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల , వరలక్ష్మి త్యాగరాజ సంగీత కళాశాల, నర్తనశాల, శ్రీ మయూరి నృత్యాలయ, వాగ్దేవీ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, శ్రీ వైష్ణవీ కళాక్షేత్రం, విశ్వకర్మ డాన్స్ అకాడమీ, అభినయ డాన్స్ స్కూల్, లాస్య డాన్స్ స్టూడియో తదితర డాన్స్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు భరత నాట్యం, కూచిపూడి తదితర విభిన్న నృత్య రీతులలో తమదైన శైలిలో అలరించారు. అనంతరం సమాఖ్య వ్యస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, వాకర్స్‌క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్లపూడి సుభద్రాదేవి, కుసుంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కళావతి, జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎంవీఆర్ కృష్ణాజీ, గురజాడ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం స్వరూపలతో కలసి నాట్య గురువులను ఘనంగా సత్కరించారు.

నృత్యప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసా పత్రాలను, పతకాలను ప్రదానం చేసారు. ఈ ఉత్సవంలో మహారాజా సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ జనార్ధన్ నాయుడు, రాజాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్న హైందవి, నా ఊరు విజయనగరం వ్యవస్థాపకురాలు గుమ్ములూరి విశాలాక్షి, నంది పురస్కార గ్రహీత దాసరి తిరుపతినాయుడు, పిన్నింటి సూర్యనారాయణ, గిరిజా ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

**– ఎక్సైజ్ శాఖ అడిషనల్ ఎస్పీ**



లక్కవరపుకోట అక్టోబర్ 14 మేజర్ న్యూస్) జిల్లాలో మద్యాన్ని బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాలు చేయకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రోహిబిషన్&ఎక్సైజ్ శాఖ జిల్లా అడిషనల్ ఎస్ఏఎస్ దొర తెలిపారు. మంగళవారం ఎల్.కోట పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెల్ట్ షాపులు నియంత్రణకు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని ప్రతిరోజు ఏదో ఒకచోట బెల్ట్ షాప్ నిర్వహిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు ఎన్నిసార్లు కేసులు నమోదు చేసిన ఎక్కడో ఒకచోట బెల్ట్ షాప్ అనేది కొత్తగా నిర్వహించడం జరుగుతుందని అయినా వీటి నియంత్రణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ సార్లు పట్టుబడితే వారిపై కఠిన శిక్షలు ఉంటాయని ఇప్పటికైనా బెల్ట్ షాప్ నిర్వాహకులు అక్రమ మద్యం అమ్మకాలను నిలిపివేయాలని హెచ్చరించారు మద్యం లైసెన్స్ పొందిన దుకాణం దారులు కూడా బెల్ట్ షాపు నిర్వాహకులకు మద్యం ఇవ్వరాదని అలా ఇచ్చినట్లు అయితే మద్యం దుకాణాల లైసెన్సు రద్దు చేయబడుతుందని హెచ్చరించారు.

## గొల్లలపాలెం లో 8వ రాష్ట్రీయ పోషణ మసోత్సవాలు



**కొత్తవలస అక్టోబర్14 మేజర్ న్యూస్ :** "మంచి పోస్టు కాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యమని .ఐసీడీఎస్ సూపర్వైజర్ కె. రమణమ్మ వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం గొల్లలపాలెం గ్రామంలో గ్రామసర్పంచ్ నంబారు మంగమ్మ ఆధ్వర్యంలో 10 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం చేసి ఆశీర్వదిం చారు. ఏ.తల్లీ జన్మనిస్తూ మరణించకూడదని, ఏ బిడ్డా మరణించాడనికై జన్మించరాదని హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తెలిపారు. మాతా శిశు మరణాలు జరగకూడదని, బాల్య వివాహాలు చేయ రాదని, ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవాలు జరగాలని ఎమ్. ఎల్. హెచ్. పి. ధనలక్ష్మి తెలిపారు. ప్రతీ గర్భిణీ స్త్రీ అంగన్వాడీ కేంద్రం లో టేక్ హోమ్ రేషన్ గుడ్లు, పాలు,బాల సంజీవనీ కిట్, రైస్, పప్పు, ఆయిల్, దినుసులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ నెల బరువులు తూవుంచుకోవాలనీ తెలిపారు. రక్త హీనత రాకుండా రాగి మాల్ట్, పప్పు చెక్కెలు, బెల్లం, మునగాకు, దానిమ్మ పండ్లు వంటి ఆహార పదార్థాలను తినాలని ఆరోగ్య విద్య అందించారు. ఈ కార్యక్రమంలో నంబారు అప్పలనాయుడు, పంచాయతీ సెక్రటరీ షేక్ సెహానాజ్,ఐసీడీఎస్ సూపర్వైజర్స్ రమణమ్మ, వెంకటలక్ష్మి,, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు,ఎం. ఎల్. హెచ్. పి. ధనలక్ష్మీ, స్కూల్ హెచ్. ఎం. బ్రహ్మాజీ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# అనుమానస్పద లావాదేవీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ నేరాలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్



**గరుగుబిల్లి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్** : సైబర్ నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు.... అనుమానస్పద లావాదేవీలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు. ఈమేరకు మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగాసైబర్ నేరాలు జరిగిన తరువాత బాధపడే కన్నా నేరము జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం మిన్న అని పేర్కొన్నారు. బ్యాంకు అకౌంట్లను యాక్టివిటీని పరిశీలించడంతోపాటు ఎకౌంటు స్టేట్ మెంట్ ను చెక్ చేసుకోవాలన్నారు. యూపీఐ, నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ ను ఎవరితో షేర్ చేసుకోవద్దని కోరా రు.తెలియని వ్యక్తులు పంపించే క్యూ ఆర్ కోడ్స్ స్కాన్ చేయొద్దని ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ కోరారు.సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త విధానాలతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్ళు ప్రజలను మోసం చేయ డానికి ఫేక్ లోన్ యాప్‌ల ద్వారా సామాజిక మాధ్యమాలలో లింకుల ను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మిస్తున్నారని ఈమేరకు సైబర్ నేరా లపై అప్రమత్తంగా ఉంటూ మీ చుట్టు పక్కల వారిని కూడా జాగ్రత్త పరచాలని కోరారు.త్వరగా డబ్బు సంపాదించు కోవాలని అత్యాశకు వెళ్లి మోసపోవద్దని ఈసందర్భంగా ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏగ్రామంలోనైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తక్షణ మే పోలీసు వారికి సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు.అదే విధంగా ప్రజలు వ్యక్తిగత సమాచా రాన్ని ఎవరికీ తెలుపవద్దని, ఏ అధి కారులు ఫోన్లో వ్యక్తిగత సమాచారం అడగరని ,ఎవరైనా గాని బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాము వ్యక్తిగత వివరాలు గాని ఓటిపి తెలపమని అడిగితే అటువంటి సమాచారము చెప్పొద్దని ప్రజలకు సూచిం చారు. సైబర్ మోసాలపై అవగాహనే మీకు రక్ష అని ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడిం చారు.

### గ్రామీణ తెలుగు తేజం

# అమెరికాలో ప్రకాశిస్తున్న ముంజేటి సాయి కీర్తన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణానికి చెందిన ముంజేటి సాయి కీర్తన అమెరికాలోని ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ మోర్గాన్ స్టాన్లీలో ఉద్యోగం సంపాదించడం ద్వారా తన ప్రతిభను చాటుకుంది. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రపంచ స్థాయి కంపెనీ వరకు చేసిన ఈ ప్రయాణం ఎంతోమందికి ప్రేరణగా నిలుస్తోంది.సాయి కీర్తన ఏడాదికి భారతీయ కరెన్సీ ప్రకారం సుమారు రూ.92 లక్షల వేతనం పొందనుంది. వైజాగ్లోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ పూర్తి చేసిన ఆమెకు చిన్ననాటి నుంచే అమెరికాలో ఉన్నత విద్యా లక్ష్యం. ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు తల్లి, తండ్రుల ప్రోత్సాహంతో పాటు విద్యా రుణం ద్వారా రెండు సంవత్సరాల క్రితం నార్త్ కారోలిన యూనివర్సిటీ – చార్లోట్టీస్ ఎం ఎస్ పూర్తి చేసింది. సాయి కీర్తన తండ్రి ముంజేటి ఈశ్వర్రావు నర్సిపురం గోర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా, తల్లి డాక్టర్ సత్యప్రభ పాలకొండ జూనియర్ కాలేజీలో వైస్ ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్నారు. వీరి కుటుంబం పాలకొండ నీలమ్మ కాలనీలో స్థిర నివాసం ఉండగా, స్వగ్రామం వీరఘట్టం మండలం రేగులపాడు. సాయి కీర్తన విజయవార్త తెలిసిన వెంటనే రేగులపాడు, పాలకొండ ప్రాంతాల్లో ఆనందం వెల్లివిరిసింది. బంధువులు, స్నేహితులు, సహచరులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.గ్రామీణ నేపథ్యంతో వచ్చిన ఒక తెలుగు యువతి ప్రపంచంలోని అగ్రశ్రేణి సంస్థలో స్థానం సంపాదించడం గర్వకారణం. ఇది యువతకు ఒక స్పష్టమైన సందేశం – సంకల్పం, కృషి, పట్టుదల ఉంటే ఏ కల అయినా నిజమవుతుందని సాయి కీర్తన నిరూపించింది.

# సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి

### – ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి. పద్మావతి



**సీతానగరం అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ప్రొహిబిషన్ . ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి తెలిపారు. ఈ మేరకు అవి మాట్లాడుతూ డిప్యూటీ కమీషనర్. అసిస్టెంట్ కమీషనర్ విజయనగరం మరియు పార్వతీపురం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఈఓ) వారి ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. లైసెన్స్ ఎ 4 షాపుల నందు కొనుక్కొనే ప్రతి మద్యం బాటిల్ ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసుకొని మద్యం నాణ్యతను తనిఖీ చేసుకోవాలని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించ రాదని షాప్ యజమానులకు చట్టంలో గల నియమ నిబంధనలను పాటించాలని, మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు గాని, పొరుగు రాష్ట్రాలకి చెందిన అక్రమ మద్యం (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) గాని, నాటుసారాయి గాని ఏమైనా ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 14405కి లేదా 944090 2373 నెంబర్ కి తెలియపరచాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సీతానగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులను బిచ్చగాళ్ల చేసేందుకే పవర్ ప్రాజెక్ట్ పన్నాగం.!

– గిరిజనులకు అన్యాయం చేస్తే ఆందోళన తప్పదు.! – గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేది లేదు – దుగ్గేరులో పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలి – ప్రాజెక్ట్ ఏర్పాటుపై మంత్రివర్గ తీర్మానాన్ని రద్దు చేయాలి – ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే గిరిజన భూములతో పాటు ఊర్లకు ఊర్లు ఖాళీ చేయాల్సి ఉంటుంది.? – సుమారు వేయి ఎకరాల వరకు గిరిజన భూములు కోల్పోతారు? – కొంజపాక, ఆలగురువు, మెండంగి గిరిజన గ్రామాలు ఖాళీ చేయాల్సి ఉంటుంది.? – రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరు వర్మ – ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా బాధిత గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు





**మక్కువ, అక్టోబర్ 14,(మేజర్ న్యూస్) :** దుగ్గేరులో పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో గిరిజనులకు బిచ్చగాళ్లను చేసేందుకే ప్రభుత్వం పన్నాగం పన్నుతుంది. అన్యాయం తలపెడితే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరు వర్మ ప్రభుత్వానికి హెచ్చరించారు. మంగళవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, పనసభద్ర గ్రామపంచాయతీ పరిధిలోగల దుగ్గేరు గిరిజన గ్రామంలో పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వందలాది మంది గిరిజనులతో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రైతు కూలీ సంఘం కార్యదర్శి దంతులూరు వర్మ మాట్లాడుతూ... పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ పేరుతో గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. 2000 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ను దుగ్గేరులో ఏర్పాటు చేయాలని మంత్రివర్గ చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుగ్గేరు ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే సురాపాడు మినీ రిజర్వాయర్ ను నిర్మాణం చేసి గిరిజన రైతుల పంట భూములకు నీరు అంధించాలని ఆయన కోరారు. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను పట్టించుకోకుండా , కేవలం కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే ఇటువంటి ప్రాజెక్టులను తీసుకురావడం వల్ల ఎంతోమంది గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములతో పాటు నివాస గ్రామాలను ఖాళీ చేసి బిచ్చగాళ్ళుగా మారిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు వస్తే దాదాపుగా 1000 ఎకరాల భూమిని ఈ రైతులు కాళీ చేయాల్సి వస్తుందని, కోంజుపాక, ఆలగురువు, మెండంగి వంటి గ్రామాలు పూర్తిగా ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతగిరి మండలంలో 1800 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కు అనుమతులు జారీ చేయడంతో అక్కడి గిరిజన రైతంగం తమ భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పోరాడుతున్న సంగతి గుర్తు చేశారు. దుగ్గేరులో నిర్మాణం తలపెట్టనున్న పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడకపోతే , గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములతో పాటు నివాస గృహాలు ఖాళీ చేయవలసి వస్తుందని ఆయన తెలిపారు. వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ , తోటపల్లి రిజర్వాయర్ల నుంచి నీటిని దుగ్గేరులో నిర్మాణం తలపెట్టిన పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ కు సరఫరా చేస్తామంటున్నారు.? రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో నిర్మించిన ప్రాజెక్టుల నుంచి అధిక మొత్తంలో సాగునీరును పవర్ ప్రాజెక్టు తరలిస్తే.? రైతులు పంటలు ఎలా పండిస్తారు.? ఈ ప్రాంత రైతుల పరిస్థితి ఏంటని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నారు. గిరిజన ప్రాంతాలను నిర్వీర్యం చేసి , గిరిజనులను బిచ్చగాయాల చేసే పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలి. లేనిపక్షంలో ఈ ప్రాంత గిరిజనులు, రైతు, కూలీలచే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాగే దుగ్గేరులో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఎదుర్కోవడానికి బాధిత గ్రామాల లో కమిటీగా ఏర్పడి ఉద్యమించేందుకు సభ తీర్మానించింది. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం నాయకులు ఊయక ముత్యాలు, పి శ్రీను నాయుడు, ఎం భాస్కర్ రావు, ఎం ప్రసాద్, పి అసిరి, అలాగే పనసభద్ర పంచాయతీ ఆలగరువు గ్రామానికి చెందిన గ్రామాల గిరిజన పెద్ద నాగేశ్వరరావు , దుగ్గేరు గ్రామానికి చెందిన కొర్ర గంగులు, సోములు , మూల వలస గ్రామానికి చెందిన పీడిక అప్పారావు , ఎర్ర సామంత వలస గ్రామానికి చెందిన రాయల అప్పారావు , గిరిజన నాయకులు గిరి శ్రీధరపు , ఎర్రమట్టి వలస గ్రామానికి చెందిన ఆనంద్ , పనసభద్ర గ్రామ వైస్ ప్రెసిడెంట్ చౌదరి , మార్కొండ పుట్టి గ్రామానికి చెందిన సింహాచలం , బొడ్డు సామంత వలస గ్రామానికి చెందిన సీతయ్య , కొండ తామర దొర, కొండ తామర లచ్చన్న , తదితరులు పాల్గొన్నారు. అలాగే పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సభకు దుగ్గేరు చుట్టుపక్కల గ్రామాల చెందిన అధిక సంఖ్యలో గిరిజనులు హాజరైనారు.

## ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి : పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి



**పార్వతీపురం, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** ప్రజలకు పారదర్శకమైన సేవలను అందించాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి అన్నారు. మంగళవారం సబ్-కలెక్టర్ మక్కువ తాహసీల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి), ఎఫ్‌పి షాప్ (ఫెయిర్ ప్రైస్ షాప్)లని సందర్శించారు. అనంతరం పాచిపెంట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలు, ప్రజల అభ్యర్థనలు, భూమి పత్రాల పరిష్కార ప్రక్రియ, సేవల నాణ్యత తదితర అంశాలపై అలసత్వం వహించవద్దని సూచించారు. ప్రజలకు సమయానుసారంగా, పారదర్శకమైన సేవలు అందించాలని, ప్రతి ఫిర్యాదు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మక్కువ, పాచిపెంట తహశీల్దార్లు, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**"ఉల్లాస్"లో ఇచ్చిన లక్ష్యాలను వాలంటీర్లు అధిగమించాలి : వాలంటీర్లకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ రామారావు**





**గరుగుబిల్లి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్‌లు లక్ష్యాలను అధిగమించాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు ప్రకటించారు.మండల కేంద్రంలోని వెలుగు మరియు ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో రెండవ విడత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను,అక్షరా స్యులుగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేసిన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమమును ఎంపీపీ ఉరిటి రామారావు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఉల్లాస్ కార్యక్ర మంలో భాగంగా వాలంటీర్‌లు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ఎంపీపీ రామారావు పేర్కొన్నారు. ఈకార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా వయోజన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వైకుంఠ రావు మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే వాలంటీర్లకు ముందుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రచురించ బడే పుస్తకాలు సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులోని పాఠాలను నిరక్షరా స్యులకు బోధించి, ప్రాథమిక అవగాహన పెంచాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాక రరెడ్డి ఆదేశాల మేరకు 15 మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్‌ను నియమించడం జరిగిందన్నారు.

ప్రస్తుతము ఎంపీడీవో జీ పైడితల్లి మాట్లాడుతూ నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిర్దేశించిన సమయంలోగా చదువు చెప్పాల్సి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాణాల సురేష్, అక్కేన రామకృష్ణ, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయు డు,వడిశాపు లక్ష్మణరావు, టి చంద్ర మోహన్, కోటిపల్లి దాసు, ఉడమల శాంతికుమారి, వెలుగు వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, మండల కళ్యాణి, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, గులిపల్లి అనూరాధ, పెనుగంటి తులసి, గుంట కల్పన,బడే సుధా రాణి, మంత్రబుడ్డి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న సకల సిరులు కురిపించే..."ధనత్రయోదశి"

**– జ్యోతిష్య ప్రవీణ వి.ఎస్.ఎల్.ఎన్.శర్మ – ధన త్రయోదశి నాడు బంగారం కొనడం ఆనవాయితీ : విఎస్ఎల్ఎన్ శర్మ**





**గరుగుబిల్లి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** దేవ దానవులు అమృతం కోసం పాలకడలిలో మది మధిస్తున్న సమయంలో లక్ష్మీదేవి ఉద్భవించిం దంటారు.ఆమెను భార్యగా స్వీకరిం చిన శ్రీమహావిష్ణువు "ఐశ్వర్యానికి అది దేవత"గా ప్రకటించాడని పురాణ గాథలు చెబుతున్నాయి.ఇది ఆశ్వీజ బహుళ త్రయోదశి రోజున ధనాది దేవత లక్ష్మీదేవి జన్మదినో త్సవంగా భావించి పూజించడం వల్ల విశేష ఫలితం ఉంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ధన త్రయో దషిగా పిలవడం జరుగుతోందని వేమకోటి వాస్తు జ్యోతిషాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యా శాస్త్ర విశారద వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహాశర్మ అన్నారు. ఈనెల18వ తేదీన నిర్వహించ నున్న ధన త్రయోదశి పండుగ విశిష్టతను సూర్యదిన పత్రిక పాఠకులకు మరి యు భక్తులకు జ్యోతీష్య ప్రవీణ విఎస్ఎల్ఎన్ శర్మ వివరించారు. ఆయుర్వేద వైద్యానికి ధన్వంతరి ఆరాధ్య దైవం.క్షీరసాగర మదన సమయంలో శ్రీమహా విష్ణువు యొక్క అంశావతారముగా అమృత కలశ హస్తుడై సమస్త ప్రజలకు రోగ నివా రణ ద్వారా ఆరోగ్యాన్ని ప్రసాదించ డానికి ధన్వంతరి ఆవిర్భవిం



చాడు. అలా ధన్వంతరి జన్మించిన ఆశ్వీ యుజ బహుళ త్రయోదశిని హిందు వులు ధన త్రయోదశిగా నిర్వహించు కుంటారని పేర్కొన్నారు.ఆశ్వీయుజ త్రయోదశి నాడు సూర్యోదయానికి ముందే నదీ స్నానము లేదా సముద్ర స్నానమును ఆచరించాలి. గృహంలో, నది లేదా సముద్రతీరాలలో, వైద్య శాలలలో తూర్పు దిక్కుగా కలశ స్థాపన చేసి ధన్వంతరికి ఆవా హన చేయాలన్నారు. ధన్వంతరి చిత్రపటానికి చిత్రపటం నుంచి మంచి గంధముతో అలంకరించి తెల్లని పువ్వులు, అక్షితలతో విష్ణు అష్టోత్తరము లేదా ధన్వంతరి అష్టో త్తరంతో పూజ చేయాలని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనర సింహాశర్మ వెల్లడించారు.ఓం ధన్వం తరే నమః అనే మూల మంత్రముతో పూజ చేయాలన్నారు.సర్వామయా వినాశనాయ త్రైలోక్య నాథాయ శ్రీమహా విష్ణవే నమః అనే ధ్యాన శ్లోకాన్ని 108 సార్లు చదివి పూజ చేస్తే మొండి వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులనుంచి బయటపడతామని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఈనెల 18వ తేదీన శనివారము నాడు అందరూ ధన్వంతరి దేవతను ప్రార్థించి ఆయు రారోగ్యాలు పొందా లని అదే విధంగా ఆయుర్వేద వైద్యా న్ని ప్రోత్సహించాలని భారతీయ సనాతన ధర్మాన్ని, వేదాన్ని, వేదాల్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ధన త్రయోదశి నాడు ఉత్తర భారత దేశంలో రాజస్థా నీయులు,మార్వాడీలు, గుజరాతీ లు,చాలామంది వ్యాపారస్తులు మహాలక్ష్మి దేవిని పూజిస్తారని తెలిపారు. అలాగే నూతన దస్త్రాలు, చిట్టా ఆవర్జాలతోపాటు కొత్త లెక్కలు ప్రారంభిస్తారన్నారు.ఇంతవరకు వారి కి వచ్చిన లాభాలతో బంగారమును కొనడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

# పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలి



**సీతానగరం అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేలా విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని డిస్ట్రిక్ట్ కోఆర్డినేట్ సోషల్ వెల్ఫేర్ ఎం మాణిక్యం కోరారు ఈ మేరకు ఆమె మంగళవారం నాడు జోగంపేట శ్రీ బాలయోగి గురుకుల పాఠశాల ఆమె సందర్శించారు . ఆమె ముందుగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు పై ఆరా తీశారు. వంటశాలను. విద్యార్థులకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి పెట్టవలసిన సమయం అని అధ్యాపకులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు చదువుపై అనుమానలు వచ్చిన ఓపిగ్గా వాళ్లకు అర్థమయ్యేలా అధ్యాపకులు జవాబు చెప్పాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారావు, వైస్ ప్రిన్సిపల్ ఈశ్వరరావుతో పాటు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సజ్జలని కలిసిన వైసీపీ నేతలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** తాడేపల్లి వైఎస్ఆర్సిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తో కలిసి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి గారిని 17వ వార్డు కౌన్సిలర్, ఉద్యోగుల పి న్షనర్ల విభాగ వైసిపి నియోజకవర్గ అధ్యక్షులు దుప్పాడ పాపి నాయుడు వైఎస్ఆర్సిపి ఉద్యోగుల పెన్షనర్ల విభాగం జిల్లా అధ్యక్షులు ఎద్దు లిల్లి పుష్ప నాదం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు పాలకొండ రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు మాట్లాడారు. పార్టీ బలాపతానికి మరింత కష్టపడి పని చేయాలని సజ్జల సూచించారు.

## ఉల్లాస్ విజయవంతంకు ఎంపీపీ రామారావు ప్రోత్సాహం



**గరుగుబిల్లి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉల్లాస్ కార్యక్రమం విజయవంతంకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వాలంటీర్లను ప్రోత్సహించారు.మండల కేంద్రంలో వెలుగు మరియు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారుల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఉల్లాస్, అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం అమలుకు సంబంధించి ఎంపిక చేసిన వాలంటీర్లకు మంగళవారం నుంచి రెండు రోజులు పాటు నిర్వ హిస్తున్న శిక్షణా కార్యక్ర మంను ప్రారం భించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో సాధించిన వాలంటీర్ల కు పారితోషకం అందిస్తానని ఈసంద ర్భంగా ఎంపీపీ రామారావు ప్రకటిం చారు.అదేవిధంగా ఉల్లాస్ కార్య క్రమం అమలు చేస్తున్న వాలంటీర్లకు ప్రభుత్వం నుంచి ఎటువంటి పారి తోషకం అందడం లేదని నిరుత్సాహ పడవద్దని కార్యక్రమం విజయవంతం గా నిర్వహించే వాలంటీర్లకు ప్రోత్సా హకంగా తన వంతు పారితోషకం అందిస్తానని సమావేశంలో ప్రకటిం చారు.ఉల్లాస్ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు మండల కేంద్రంలో ఘనంగా సన్మానించను న్నామని ఎంపీపీ రామారావు వెల్లడించారు.ఉల్లాస్ శిక్షణా కార్య క్రమంను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు కార్య క్రమం విజయవంతం అయ్యేందుకు వాలంటీర్లను ప్రోత్సహించడం పట్ల పార్వతిపురం మన్యం జిల్లా వయో జన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వైకుంఠరావు, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు ,కోటిపల్లి మరియదాసు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్‌జిఆర్ ట్రస్ట్ ద్వారా చినబగ్గకు మంచినీటి సరఫరా



**సీతంపేట అక్టోబర్ 14మేజర్ న్యూస్ :** సీతంపేట ఏజెన్సీలో మంచి నీటి కొరత వేసవి రాకముందే వచ్చింది. ఈ మేరకు నిమ్మక గోపాల రావు ట్రస్టు ద్వారా మంచినీరు అందించేందుకు గోపాలరావు కుమారుడు స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చొరవ చూపారు. మంగళవారం రాజుపురం స్వగ్రామం నుండి మంచినీటి ట్యాంక్ ను చినబగ్గ పంపించారు. ట్యాంక్ ద్వారా గ్రామస్థులకు మంచి నీరు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు

## సకాలంలో పూర్తి చేయాలి : డిపిఓ



**చీపురుపల్లి అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల వారీగా నిర్దేశించిన వివిధ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున రావు పంచాయతీ ల కార్యదర్శులకు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల, ఆముదాలవలస, వంగర, సంతకవిటి, రాజాం, మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో రివ్యూ జరిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూడు విడతలుగా జరపవలసిన సర్వేలో ఇచ్చిన నివేదిక మేరకు జరిపిన సర్వే వివరాలను పంచాయతీలు వారిగా తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ అధికారులకు డిపిఓ సూచించారు. మూడు విడతలుగా జరపవలసిన సర్వేకు సంబంధించి ఎటువంటి సహకారం కావాలన్నా జిల్లా అధికారులు సంప్రదించి పూర్తిస్థాయిలో సర్వేను ముగించాలన్నారు. గ్రామ కంఠలు, గ్రామాల వారీగా గల నివాసాలు, ఖాళీ స్థలాలకు సంబంధించి సర్వేలో మూడు విడతలుగా నివేదికను సమర్పించాలని ఆయన సూచించారు. సంబంధిత రెవెన్యూ అధికారుల సహకారాన్ని పూర్తిస్థాయిలో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్, ఏవో ప్రవీణ్ కుమార్, ఏడు మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## హత్య ఆరోపణలపై సమగ్ర పరిశీలన



**చీపురుపల్లి అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలోని పుర్రేయవలస సమీపంలో నేలబావిలో శవమై తేలిన ఎలకల రాము (26) అనే యువకుడి మరణంపై మృతుడి తల్లిదండ్రులు, బంధువులు వ్యక్తం చేస్తున్న అనుమానాలపై సమగ్ర పరిశీలన జరుపుతున్నామని ఎస్సై ఎల్ దామోదర రావు చెప్పారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తమ కుమారుడుది సహజమరణం కాదంటూ వారి తల్లిదండ్రులు చెబుతున్న అనుమానాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. పూర్తిస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయుటకు కృషి చేస్తామని చెప్పారు.

## స్వర్ణాంధ్ర లక్ష్యమే చంద్రబాబు ధ్యేయం : ఎమ్మెల్యే అదితి గజపతిరాజు





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రతిష్టాత్మక గూగుల్ సంస్థను విశాఖపట్నంలో నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ సంస్థ ప్రతినిధులతో ఎంఓయు చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆధ్వర్యంలో విజయనగరం పార్టీ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అయస్కాంతంలా కంపెనీలను ఆకర్షిస్తూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. స్వర్ణాంధ్ర లక్ష్యమే చంద్రబాబు ధ్యేయమని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

## గూగుల్ అడుగుతో విశాఖలో టెక్ విప్లవం : ఎమ్మెల్యే కోళ్ల





**లక్కవరపుకోట, అక్టోబర్ 14 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో, ఐటీ – ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో, కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఎసెంచర్ వంటి ప్రపంచస్థాయి కంపెనీలన్నీ క్యూ కడుతున్నాయి అని దీనితో భారత దేశ ఏ1 రాజధానిగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ఇప్పటివరకు సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని మంగళవారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ సందర్భంగా ఆమె అన్నారు. విశాఖ ఏఐ సిటీగా మారితే, ఆంధ్రప్రదేశ్ దేశానికి డిజిటల్ ఇండియాలో మార్గదర్శకంగా నిలుస్తుంది.సాంకేతిక రంగం ఒక రాష్ట్ర భవిష్యత్తును ఎలా మార్చగలదో హైదరాబాద్ ముఖ్య ఉదాహరణ. చంద్రబాబు దూరదృష్టితో, మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్కు తీసుకురావడంతో హైదరాబాద్ అభివృద్ధికి ఒక గేమ్ చేంజర్ మారింది. రాష్ట్ర ఆర్థిక రూపురేఖలు మారిపోయాయి అని.మైక్రోసాఫ్ట్ వచ్చిన తర్వాత అక్కడి యువతకు ఉద్యోగాలు వచ్చాయి,అలాగే ఐటీ కంపెనీలు రావడంతో టెక్ రంగానికి మార్గదర్శిగా హైదరాబాద్ నిలిచింది.అన్నారు దీంతో హైదరాబాద్ "సైబరాబాద్" గా మారిందని ఇప్పుడు.గూగుల్ సంస్థ విశాఖలో రూ.87,500 కోట్ల పెట్టుబడి పెట్టి సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను నిర్మించబోతోందిఅని. ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా మారనుంది.అని ఇది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల ఆర్థిక దూరదృష్టితో, పారదర్శక విధానాలతో వివిధ రాష్ట్రాలు, సింగపూర్, అమెరికా వంటి వివిధ దేశాల్లో పర్యటించి పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించడం వలన. స్థిరమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, మానవవనరులు అందుబాటులో ఉండే లా చేయడం వలన రాష్ట్రానికి టెక్ దిగ్గజాలు వస్తున్నాయిఅన్నారు. భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ కూటమిప్రభుత్వం అందిస్తుంది అని.గూగుల్ రాకతో మరెన్నో ఐటీ, టెక్, ఏఐ కంపెనీలు కూడా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కట్టనున్నాయి అన్నారు. విశాఖలో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, ఏఐ స్టార్టప్ల పెద్ద ఎత్తున వస్తాయిఅని ఆశా భావం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు పెరుగుతాయి, స్థానిక వ్యాపారాలు వృద్ధి చెందుతాయి, రవాణా, విద్యుత్ ఊపందుకుంటాయి. గూగుల్ లాంటి కంపెనీ రావడం అంటే మన పిల్లలకు ప్రపంచస్థాయి అవకాశాలు వస్తున్నట్లే. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుంది. ఏపీ యువతకు ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారు.ఐటీ పాలసీ ద్వారా కీలక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం ద్వారానే విశాఖకు నేడు గూగుల్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అని రాష్ట్రంలో వేగంగా నిర్ణయాలు తీసుకునే సీఎం చంద్రబాబు పాలన ఉండటంతోనే.. జాతీయ స్థాయిలో కొత్తగా ఏ కార్యక్రమం ప్రారంభించినా మొదట ఏపీకి వెళ్లాలని ప్రధాని మోదీ సూచించారని లలిత కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, పీఏసీఎస్ డైరెక్టర్ గంటుపల్లి దేముడు నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనురాజు,సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు నుంచి జారిపడి యువకుడికి గాయాలు





**లక్క వరపు కోట అక్టోబర్ 14 (మేజర్ న్యూస్) :** మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ గోల్డ్ స్టార్ హాస్పిటల్ సమీపంలో విశాఖ ఆరుకు ప్రధాన రహదారిపై విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు నుంచి ఉదయం 7:40 ప్రాంతంలో ఒక యువకుడు జారిపడి తీవ్ర గాయాలు పాలయ్యాడు అతనిని దగ్గరలోని గోల్డ్ స్టార్ హాస్పిటల్ లో జాయిన్ చేసి ప్రథమ చికిత్స అందించగా మెరుగైన వైద్యం కోసం యువకుడిని విశాఖపట్నం కుటుంబ సభ్యులు తరలించారు ఓవర్ లోడ్తో ఉన్న బస్సులో డోర్ దగ్గర వేలాడుతూ పొరపాటున జారిపడిపోవడం వలన ఈ ప్రమాదం జరిగింది అని బస్సు లో ప్రయనిస్తున్న ప్రయాణికులు తెలిపారు బస్సు వేగంగా వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లడం వలన జారిపడిన వ్యక్తికి పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు దీనితో బస్సును నిలిపివేసి ఎల్కోట పోలీస్ స్టేషన్కు బస్సును తరలించారు ఎల్ కోట ఎస్ఐ నవీన్ పడాల్ ఈ సంఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి : కలెక్టర్





**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు తూచ తప్పకుండా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రామ్ సుందరరెడ్డి తెలిపారు. మంగళవారం అరికతోట ఎలిమెంటరీ,జెడ్పీ ఉన్నత పాఠశాలలలో పరిశీలన జరిపారు. ఎలిమెంటరీ స్కూల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఉన్నా,పాడై నందున వాడకపోవడంతో మినరల్ వాటర్ అందిస్తున్నట్లు పరిశీలించి ఆ నీటి నాణ్యతను త్రాగి సంతృప్తి చెందారు. 1వ తరగతి విద్యార్థులతో మమేకం అయ్యి వారి విద్యా ప్రమాణాలు తెలుసుకున్నారు. అక్కడ నుంచి జెడ్పీ ఉన్నత పాఠశాల కు వెళ్లి మిడ్ డేట్ మీల్స్ వంటకాలు పరిశీలించారు. నిబంధనల మేరకు వంటలు గ్యాస్ పొయ్యిపై చేయకపోవడం కట్టెల పొయ్యి ఉపయోగించడంపై అసంతృప్తి వ్యక్తం చేసి గ్యాస్ పొయ్యిపై మాత్రమే వంటలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవోకు ఆదేశించారు.స్కూల్ ఆవరణలో మొక్క నాటి దాని రక్షణ పెంపకం బాధ్యతగా చూడాలని హెచ్.ఎం కు సూచించారు. ప్రభుత్వం విద్యాప్రమాణాలు,పరిశుభ్రత,పోషక ఆహార విలువలకు ప్రాధాన్యత నిస్తున్న క్రమంలో ప్రతీ పాఠశాలలో ఇవన్నీ ఆచరించేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అజురఫీజాన్,ఎంఈవో 2 పెంటయ్య, హెచ్ఎమ్ లు కృష్ణవేణి,పార్వతి పాల్గొన్నారు.

# డి పట్టా లు ఎంజాయ్ మెంట్ సర్వే గ్రామసభలో

**: మాడుగుల చోడవరం శాసనసభ్యులు**



**వి మాడుగుల, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో వీ జే పురం గ్రామంలో ఉర్ల లోవ కొండమ్మ కొప్పు కొండమ్మ కొండ అడ్డుకొండ ల్లో మంజూరు చేసిన డి పట్టా రైతులు ఎంజాయ్ మెంట్ సర్వే గ్రామసభలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ రాజు గ్రామసభలో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూములు కు పట్టాలిచ్చి వెబ్ లాండ్ లో నమోదు కాకపోవడంతో రైతులకు ప్రభుత్వం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు అందలేదని ఇవి వెబ్ బ్లాండ్ లో చేర్చి ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి రాయితీ అందే విధంగా మేము చూసుకుంటామని ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా గ్రామ సభలు పెట్టి సర్వే చేయించి అందరికీ సరైన న్యాయం చేస్తామని వాళ్ళు అన్నారు ఫేక్ న్యూస్ లు నమ్మవద్దని అలాంటి వాటికి మీరు దూరంగా ఉండాలని రైతులకు చెప్పారు ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం మాడుగుల తహసిల్దార్ కే రమాదేవి రావికమతం తహసిల్దార్ అంబేద్కర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాడుగుల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ కింతలి కోఆపరేటివ్ అధ్యక్షులు ఉండూరు దేముడు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు వీ జె పురం సర్పంచ్ జయరాం వమ్మలి సర్పంచ్ సుంకర సింహాసనం నాయుడు పొంగలి పాక సర్పంచ్ నాయన సత్యనారాయణ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు కింతలి ఎంపీటీసీ మై చర్ల సన్యాసినాయుడు మజ్జి బాబ్జి మాజీ ఎంపీటీసీ బుజ్జీ రాజు మజ్జి లక్ష్మణరావు బుద్దాల రమణ జెర్రిపోతులు సూర్యనారాయణ వై సత్యారావు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు మహిళలు రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు దేవరాపల్లి మండల సర్వసభ్య సమావేశం

**- ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు**

**దేవరాపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం ఈనెల 16న గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎంపీ సువర్ణరాజు తెలిపారు. ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు విధిగా సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## అచ్యుతాపురంలో సంబరాలు

**- గూగుల్ డేటా సెంటర్ ఒప్పందంపై ప్రజల్లో ఉత్సాహం**



**అచ్చుతపురం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ సమక్షంలో గూగుల్‌తో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ స్థాపనకు సంబంధించి చారిత్రాత్మక ఒప్పందం కుదిరిన నేపథ్యంలో అచ్యుతాపురంలో మందుగుండు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి ఆనందం పంచుకున్నారు. రాంబిల్లి మండలంలో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టుతో ?1,33,000 కోట్ల పెట్టుబడులు, సుమారు రెండు లక్షల ఉద్యోగాలు సృష్టికానున్నాయని తెలిపారు. ఇది భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే చారిత్రాత్మక అడుగుగా విశ్లేషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌రీ నేతృత్వంలో రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోందని, డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో నిలవబోతుందని ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు బాపు నాయుడు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, పుర్రె శ్రీనివాసరావు, కర్రీ రమణ, కూనిశెట్టి రమణ, లాలం రాజు, యాండ్ర అప్పలనాయుడు, లాలం సత్తిబాబు, లాలం సురేష్, దేశంశెట్టి కాసుబాబు, కాండ్రేగుల వెంకటరమణ, చొప్ప తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు వృత్తి విద్యపై శిక్షణ



**రావికమతం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** హైస్కూల్ స్థాయి నుంచి విద్యార్థినిలకు వృత్తి విద్యపై సెలవు రోజుల్లో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించామని కొత్తకోట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులుతో మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దసరా, సంక్రాంతి తదితర సెలవు దినాల్లో వృత్తి విద్య పై శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయిని మీనాక్షికి ఆదేశాలు జారీ చేశామన్నారు. చదువుతోపాటు వృత్తి విద్య లో విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకున్న యెడల విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత స్వయం ఉపాధికి అవకాశం ఉంటుందని ఆలోచనలో భాగమే ప్రస్తుత వృత్తి విద్యా శిక్షణ అని తెలిపారు. దీనిలో భాగంగా అతి సులువుగా నేర్చుకోగల బ్యూటిషన్, రైల్వే టికెట్, ఆన్లైన్లో తిరుమల దర్శనం, ఫోటోగ్రఫీ, హౌస్ వైరింగ్, తదితర కోర్సులపై శిక్షణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ తెలిపారు. ఆసక్తి కనబరిచిన పదిమంది విద్యార్థినిలు ను గ్రూపుగా తీసుకొని శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు.

## నేడు పెదనందిపల్లిలో పశు వైద్య శిబిరం

**దేవరాపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో పెదనందిపల్లి గ్రామ పంచాయతీలో రాష్ట్ర గోకుల్ మిషన్, డి ఎల్ డి ఏ సౌజన్యంతో పశువైద్య శిబిరం బుధవారం నిర్వహించడం జరుగుతుందని వెటర్నరీ వైద్యాధికారిణి మంజుష రాణి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత సంతనోత్పత్తి, గైనిక, గర్భకోశ వ్యాధుల క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున మండలంలో ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆమె కోరారు.



## చింతలపూడి పంచాయతీకి రేషన్ స్టాక్ పాయింట్ మంజూరు

**- హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు**

**దేవరాపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో చింతలపూడి పంచాయతీకి ప్రత్యేక రేషన్ స్టాక్ పాయింట్ మంజూరు చేస్తు అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అదికారి అదేశాలు జారి చేసారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి దోర పేర్కొన్నారు. మంగళవారం నాడు స్తానిక విలేకరులతో మాట్లాడారు, దశాబ్దల కాలం నుండి చింతలపూడి పంచాయతీకి రేషన్ డిపో లేక 12 గ్రామాలకు చేందిన గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ తామారబ్బ పంచాయతీలో ముకుందపురం పురం గ్రామం వచ్చి రేషన్ తెచ్చుకోవడం జరుగు తుందని తెలిపారు గిరిజనులు పోరాట పలితంగా దేవరాపల్లి తహశీల్దార్ సియస్ డి టి సిపార్సులు మేరకు ఆర్ డి ఓ చింతలపూడి పంచాయతీలో తాత్కాలికంగా రేషన్ స్టాక్ పాయింట్ ఎర్పాటు చేసి గిరిజనులకు రేషన్ సరుకులు అందించాలని అదేశాలు జారి చేయడం అబిందనీయమైన విషయమని అయితే పర్మినెంటుగా డిలర్ సిప్పును ఎర్పాటు చేసి ప్రజా పంపిణీ ద్వారా వచ్చే అన్నిరకాల రేషన్ సరుకులు గిరిజన ప్రజలకు అందించాలని అంత వరకు రేషన్ స్టాక్ పాయింట్ కు ఆర్ డి ఓ ఇచ్చిన అదేశాలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు రేషన్ స్టాక్ పాయింట్ ఎర్పాటుకు సహకరించిన అదికారులకు పత్రిక మిత్రులకు చింతలపూడి గిరిజన ప్రజలు తరుపున వారు కృతజ్ఞతలు తెలిపారు.



## చెకుముకి సైన్సు సంబరాలు 2025 గోడ పత్రిక ఆవిష్కరణ

**అనకాపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబరాలు 2025 గోడ పత్రికను జిల్లాఉప విద్యాశాఖ అధికారి పి అప్పారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలు సందర్భంగా నిర్వహించు టెస్ట్, ఇతర కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు బాధ్యత పడాలన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో సైన్స్ ఆసక్తిని పెంపొందిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచు కోవడంలో సంబరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.వి.ఎస్. పి. వర్మ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరము రాష్ట్రంలోని పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఈ చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18వ తేదీన, మండల స్థాయిలో నవంబర్ 1వ తేదీన, జిల్లాస్థాయిలో



నవంబర్ 23వ తేదీన, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సంబరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది విద్యార్థులు వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులు, జిల్లా నాయకులు ఉమామహేశ్వర రావు, వెంకట అప్పారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాఫీ రైతులకు నష్ట పరిహారం చెల్లించండి

**- 10 రోజులు గా శాంతియుత నిరాహార దీక్షలు**

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సి ఈ సి సభ్యుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి బాలరాజు**





**చింతపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మన్య ప్రాంతంలో జరుగుతున్న జాతీయ రహ దారి విస్తరణ పనులలో భాగం గా కాఫీ తోటల పరంగా నష్ట పోయిన కాఫీ రైతులకు నష్టా నికి తగిన విధంగా పరిహారం చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్య నిర్వాహక మండలి సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా కాఫీ తోటలను నష్ట పోయినప్పటికీ తమకు న్యాయంగా రావలసిన నష్ట పరిహారం చెల్లింపు విషయం లో జరుగుతున్న జాప్యాన్ని ఆలస్యంగా గమ నించిన గిరి రైతులు గడచిన పది రోజులు గా అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస కేంద్రంగా పెదవలస, చాప రాతిపాలెం గ్రామాలకు చెందిన కాఫీ రైతు లు రిలే నిరాహార దీక్షకు దిగిన విషయం తెలిసిం దే. ఈ నేపథ్యంలో జటిల మవుతున్న సమస్యను ప్రభు త్వం దృష్టికి తీసుకు వెళ్లాలన్న ఏకైక లక్ష్యంతో బాలరాజు మంగళవారం పెదవలస గ్రామాన్ని సందర్శించి, నిరా హార దీక్ష చేస్తున్న బాధితులకు సంఘీ భావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో భాగంగా జాతీయ రహదారుల కల్పనను ఈ ప్రాంతీయులుగా స్వాగతి స్తున్నామన్నారు. ఈ నేపథ్యం లో తర తరాలుగా కాఫీ, మిరియాలు తోటలను నమ్ముకుని గిరిజనులు జీవ నోపాధి సాగిస్తున్న ఎన్నో తోట లు కనుమరుగైన పరిస్థితిని చూసామన్నారు. అటువంటి గిరిజనులకు రహదారి విస్తరణ పనులు తోటలను కోల్పోయే విధంగా మారాయన్నారు. కోల్పో యిన తోటలకు సంబం ధించి సుమారు 78 మంది కాఫీ రైతులకు ఏళ్లు గడుస్తు న్నా, నష్ట పరిహారం అంద లేదని ఆలస్యంగా తెలుసుకు న్న బాధిత రైతులు నిరాహార దీక్షకు దిగారన్నారు. వారి కి న్యాయబద్ధంగా అందవల సిన పరిహారాన్ని అందించ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారం లో జాప్యం చేయడం (నిర్లక్ష్యం చేయడం) తగద న్నారు. చెల్లించవలసిన పరిహారం కూడా ఎంతనేది బాధితులకు వివరించక పోవడం వలన వారు ఆందోళన చెందుతున్నా రన్నారు. ఈ క్రమంలో అభి వృద్ధి పనులకు గిరిజనులు వ్యతిరేకం కాదని, అయితే నష్టపోయిన కాఫీ రైతులకు న్యాయ బద్ధంగా రావలసిన పరిహారం ప్రభుత్వ పరంగా చెల్లించాలని ఆయన కోరారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం అవసరమైన మేరకు భూ సేకరణ చేసిన జాతీయ రహదారులకు సంబంధించిన అధికారులు, భూములతో పాటు కాఫీ, మిరియాల పంట లు కోల్పో యిన గిరి రైతులకు చెల్లించ వలసిన పరిహారాన్ని చెల్లించ కపోవడంతో, ఈ విధంగా రహదారిపై బైఠా యించ వలసిన పరిస్థితి దాపురించిందన్నారు. గతం లోనే తాము కోల్పోయిన భూమి, కాఫీ పంటలకు నష్టపరిహారం చెల్లించాలని రైతులంతా రహదారి పను లను అడ్డగించిన విషయాన్ని ఈ సందర్భం గా ఆయన గుర్తు చేశారు. దీంతో అప్పటి సబ్ కలెక్టర్ సమావేశమై రహదారి నిర్మాణ పనులను అడ్డుకో వద్దని నెల రోజులలో పరిహా రం అందేటట్లు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి నట్లు బాధిత రైతులు తమ దృష్టికి తీసుకు వచ్చారని ఈ నేపథ్యంలో వారికి సంఘీ భావంగా సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చా రు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామ పెద్దలతో చర్చించి స్వయంగా ఆ సమస్యలను పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల వైస్ ఎంపీపీ సప్పగడ్డి ఆనంద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా అధ్య క్షుడు కంకిపాటి రామారావు క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్య క్షుడు వసుపరి తిమోతి, పెదవలస వైస్ సర్పంచ్ లంబసింగి రమేష్, వైకాపా నాయకులు కంకిపాటి మోహన్ గాంధీ, శరబన్న పడాల్, శ్రీరాములు, జనసేన కోర్ కమిటీ అధ్యక్షుడు గడుతూరి రమణబాబు, అధిక సంఖ్యలో బాధ్యత రైతులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలు అన్ని పశు వులకు ఇవ్వాలి

**: పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు చంద్రశేఖర్**



**పరవాడ, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** గాలికుంటు వ్యాధి టీకాలు అన్ని పశువులకు ఇచ్చే విధంగా చూడాలని విశాఖపట్నం పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా.మోపాడ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలో గల వాడచీపురుపల్లి పశువైద్య శాల,రావాడ రైతు సేవా కేంద్రం మరియు భరణికం గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పశు ఆరోగ్య శిబిరాలను పరిశీలించారు.వాడ చీపురుపల్లి పశువైద్య శాలలో చాలాకాలం నుండి సిబ్బంది కొరత ఉండడం గమనించి పశువైద్య సేవకుడిని ఈ మధ్యనే నియమించడం జరిగిందని పశువైద్య సిబ్బందిని త్వరలోనే నియమించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.రావాడ రైతు సేవాకేంద్రాన్ని సందర్శించిన డా.చంద్రశేఖర్ రికార్డుల నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలు పరవాడ సబ్ డివిజనల్ సహాయ సంచాలకులు డా.రామకృష్ణ కీర్తి కి తెలియజేసారు.అలానే వాడ చీపురుపల్లి పశువైద్యులు డా. సురేష్ కుమార్ కి కూడా చెప్పారు.భరణికం గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధినిరోధక ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న పశువైద్య సిబ్బందిని అభినందించి తగిన సూచనలు ఇచ్చారు.ఈ ఆరోగ్య శిబిరంలో పరవాడ సహాయ సంచాలకులు డా.రామకృష్ణ కీర్తి, చీపురుపల్లి పశువైద్యులు డా.సురేష్ కుమార్,పశువు వైద్య సిబ్బంది కల్యాణి,లక్ష్మణ్,భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి ఎంపీ



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** పార్లమెంట్‌లో మంగళవారం జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు,ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ డా. సి.ఎం. రమేష్ పాల్గొన్నారు.కమిటీ చైర్మన్ కె.సి. వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రక్షణ శాఖ మరియు డీఆర్‌డీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ మర్పించిన నివేదికలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షదాయకం



**దేవరాపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** గూగుల్ తో కలిసి దేశంలోనే అతిపెద్ద ఎ1 డేటా సెంటరు విశాఖలో నిర్మిస్తున్నందుకు గర్వంగా ఉందని మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేసి స్వీట్లు తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ 'ఇది భారత చరిత్రలో నిలిచిపోయే రోజు అన్నారు. దేశంలోని అత్యంత కీలకమైన విద్య, వ్యవసాయం, ఫైనాన్స్ తదితర రంగాలకు ఎ1 ద్వారా పరిష్కారాలు చూపే ఎకోసిస్టమ్ ఈ హబ్ క్రియేట్ చేస్తుంది. ఎ1 రెవల్యూషన్ కు తోడ్పడే ఇంజిన్ ను నిర్మించడాన్ని గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి, కలిగొట్ల పిఏసిఎస్ చైర్మన్ లు పూడి సత్యారావు,దొగ్గ నాయుడు బాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, సోమిరెడ్డి గోవింద, క్లస్టర్ ఇంచార్జి గుల్లిపల్లి అర్జున, దీవి శంకర్, ఎరకన్న దొర, అల్లు శ్రీను, సబ్బవరపు మాలిబాబు, కిల్లి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# బాలలు హక్కులు, చట్టాల పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**- తాజంగి గ్రామంలో ర్యాలీ**



**చింతపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** బాలల హక్కులు, చట్టాలు పై బాలికలకు వ్యాస రచన పోటీ నిర్వహించినట్లు ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ లు డి జయ భారతి, జి సౌజన్య అన్నారు. ఈ మేరకు అంత ర్జాతీయ బాలికా దినోత్సవం ను పురస్కరించుకుని మంగళవారం తాజంగి గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బాలల హక్కు లు, చట్టాలు పై బాలికలకు వ్యాస రచన పోటీలు నిర్వహించామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు..విద్యా ప్రాముఖ్యత పై అవగాహన పెంచుకోవాలని సూచించా రు.బాలికల సంరక్షణ,బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు గురించి ముఖ్యంగా బాలికలు శారీరకంగా మానసికంగా వచ్చే సమస్యల గురించి వివరించారు. అదే విధంగా పోక్సో చట్టాలు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా వ్యాస రచన పోటీలు నిర్వహించారు ఈ పోటీల లో మొదటి బహుమతి పాంగి వైష్ణవి, ద్వితీయ బహుమతి లింగేటి లక్ష్మి,,అలాగే మ్యూజికల్ చైర్స్ పోటీ లలో ప్రథమ ద్వితీయ బహుమతులు. గెలుపొందిన బాలికలకు బహుమతులు అంద జేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి పడాల్ దాస్, ఉపాధ్యాయులు జే నాగ లక్ష్మి, ఏ శేషమాంబ, కే ప్రియాంక, డి. శాంతి కుమారి, అంగన్వాడీ కార్య కర్తలు బి.నీలిమ, డి జానకి, ఎల్ భవాని, బి సుభద్ర, కే గౌరీ, టి పార్వతి, బి రాజేశ్వరి,తో పాటు అధిక సంఖ్యలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త తొలగింపు



**పాయకరావుపేట, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ఇందిరా కాలనీలో సర్వీస్ రోడ్డు పక్కన చెత్త పేరుకుపోవడంతో దళిత నాయకుడు ఇంజరపు సూరిబాబు పాయకరావుపేట సర్పంచ్ గారా ఉష శ్రీ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే సర్పంచ్ గారా ఉష శ్రీ స్పందించి జెసిబి ను పంపించి పేరుకుపోయిన చెత్తను తొలగించారు.దీంతో ఆ కాలనీవాసులు ఇంజరపు సూరిబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గిరిజన చిన్నారికి ప్రిన్సిపాల్ అభినందన



**అరకులోయ, అక్టోబర్14, మేజర్‌న్యూస్:** పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన గిరిజన విద్యార్థిని కొర్రా.జీవనతన్యకి అరకులోయ శారద నికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ చిరంజీవులు మంగళవారం అభినందించారు.స్థానిక శారద నికేతన్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న 8 సంవత్సరాల వయస్సు గల చిన్నారి ఐదు కిలోమీటర్ల పరుగు పందెం పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించి మొదటి స్థానంలో నిలిచింది.విశాఖ మహానగరంలో ఇటీవల నేవీ మారథాన్ నిర్వహించిన 5 కిలోమీటర్ల పరుగు పందెంలో గిరిజన విద్యార్థిని ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించింది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దత్తత తీసుకున్న పెదలబుడు మేజరు పంచాయతీ పరిధిలోకి వచ్చే లిట్టిగుడ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలోని విద్యార్థిని కె. జీవనతన్య తల్లిదండ్రులు,శారద నికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది ప్రోత్సాహంతో పరుగు పందెం పోటీలో పాల్గొని సత్తా చాటి విజయకేతనం ఎగురవేసింది. అదేవిధంగా అరకు చలి ఉత్సవ్ సందర్భంగా నిర్వహించిన 5 క రన్ లో, విశాఖపట్నంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కె రన్ లో విద్యార్థిని జీవనతన్య పాల్గొని మొదటి స్థానం కైవసం చేసుకుంది.దీంతోపాటు యూత్ పేస్ట్ మార్తన్ నిర్వహించిన 5 కె రన్ లో గిరిజన విద్యార్థిని పాల్గొని రెండో స్థానంలో నిలిచింది.ఈ నేపథ్యంలో గిరిజన విద్యార్థిని జీవనతన్యకి శారదా నికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన చిన్నారి పరుగు పందెం పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించడంతోపాటు అందరి ఆదరాభిమానాలు పొందడం గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ చిరంజీవులు విలేకరులకు తెలిపారు.

## గట్కా క్రీడలో నాలుగు జాతీయస్థాయి కాంస్య పథకాలు



**నరసన్నపేట, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** అక్టోబరు 11,12 తేదీల్లో చత్తీస్గడ్ దుర్గులో జరిగిన జాతీయ గట్కా పోటీలలో సత్యవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. పాసి రాఘవేంద్ర, శరత్, చైతన్య, పుష్ప, జాతీయస్థాయి కాంస్య పథకాలను సాధించారు. వీరిని అభినందిస్తూ నరసన్నపేట మండల అధ్యక్షులు ఆరంగి మురళి 5000, మాజీ సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త 3000 ,మావుడూరి జగదీష్ బాబు 2000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలను శ్రీమతి వకుళా రత్నమాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. సత్యవరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు గట్కా క్రీడలో శిక్షణ అందించి, జాతీయస్థాయి ప్రతిభ చాటేటట్టు తీర్చిదిద్దిన కోచ్ ఖగేశ్వరరావు, మేనేజర్ సురేష్, పిడి జ్యోతిరాణి లను పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**డుంబ్రిగుడ, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం అరకు పార్లమెంట్ టి యు ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతునికి ప్రార్థిస్తున్నానని చెప్పారు.భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేయాలని, గిరిజన ప్రాంతానికి తన సేవలో ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పీఎస్ఎస్ అధ్యక్షులు భాస్కరరావు, కించమండ పంచాయతీ మాజీ సర్పంచ్ పొత్తి, మండల యువ నాయకులు త్రినాథ్, కమలాకర్, జక్కయ్య, నరసయ్య, కామరాజు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్‌అధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న

**: ఎస్ ఐ రమణ**




**పెదబయలు, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం స్టేషన్ హౌస్ అధికారి కొల్లి రమణ జన్మదినం రోజున అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పోలీస్ సూపరెంట్ అమిత్ బర్డ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. మంగళవారం జరిగిన నెలవారి నేర సమీక్ష కార్యక్రమంలో అల్లూరి జిల్లా పాడేరు సబ్ డివిజన్ కి పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు పెదబయలు సబ్ ఇన్స్పెక్టర్ కొల్లి రమణకు అప్రిషియేషన్ పత్రం జిల్లా ఎస్పీ జన్మదిన రోజున ప్రశంస పత్రం అందుకున్నందుకు ఎస్సై ఆనందం వ్యక్తం చేశారు. తన విధి నిర్వహణ తన పుట్టినరోజు నా ప్రశంస పత్రం ద్వారా బహుమతి పోలీస్ శాఖ ఇవ్వడం సంతోషంగా ఉందని ఎస్సై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాడేరు సబ్ దివిజినల్ పోలీస్ ఆఫీసర్ సాబాజ్ అహ్మద్ కూడా పాల్గున్నారు

## రాంపురంలో స్మశానం స్థలం సేకరణ కొరకు పరిశీలన

**పాయకరావుపేట, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం శ్రీ రాంపురం గ్రామంలో స్మశానం స్థలం సేకరణ కొరకు మంగళవరం పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహేశ్వరరావు,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,గ్రామ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## పట్టాదారు పాసుపుస్తకాల మంజూరుకు వినతి



**అరకులోయ, అక్టోబర్14, మేజర్‌న్యూస్:** తమ సాగులో ఉన్న పంట భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ గిరిజన రైతులు మండల భూ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ గోవింద్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.నాలుగు దశాబ్దాలకు పైబడి సాగులో ఉన్న భూములకు వెంటనే రీ సర్వే చేసి ఆ భూములపై సాగుదారులకు హక్కు కల్పించే విధంగా పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో. జగన్నాథ్,తాంగుల.హరి ఆధ్వర్యంలో పెదలబుడు మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే లింబగుడ,నువ్వగుడ గ్రామాలకు చెందిన గిరిజన రైతులు స్వయంగా భూ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ ను కలిసి తమ భూములను ప్రభుత్వ వెబ్ ల్యాండ్ లో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకాల మంజూరుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అభ్యర్థించారు.1983 వ సంవత్సరంలో సెటిల్మెంట్ పట్టాలు మంజూరు చేసి సాగుదారులకు పంపిణీ చేసిన విషయాన్ని గిరిజన రైతులు సమర్టి.బలరాం,సమర్ధి.ముక్త, సమర్ధి.డాలిమ,సొలుగు. మొద్దు,మధు,పూజారి.రామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## గిరి మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**– విద్య ద్వారానే సమాజంలో గౌరవం**

**– వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ కీర్తి**



**చింతపల్లి, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** గిరిజన మహిళల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నామని వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బీ. కీర్తి అన్నా రు. మండల కేంద్రంలోని సాయి నగర్ వీధిలో ఉన్న వాసవ్య మహిళా మండలి ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సమాజంలో గిరిమహిళలు గౌర వింపబడాలన్నారు. బాల్య వివాహాల నియంత్రణతో పాటు, విద్య ద్వారానే మహిళ లకు గౌరవం లభిస్తుంద న్నారు. మహిళలు ఆర్థికంగా, రాజకీ యంగా పైకి రావాలన్నారు. ముఖ్యం గా గిరి మహిళలు అభివృద్ధి చెందేం దుకు ఆరోగ్యం, పోషకం, నైపుణ్యం, ఆర్థికాభివృద్ధి, విలువలుతో కూడిన విద్య, సమానత్వం తదితర వాటి పైద ప్రత్యేక దృష్టి సారిస్తున్నా మన్నారు. మండలంలో 8 పంచా యతీ ల్లోని 184 గ్రామాల్లో గిరిజనుల కొరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి సారిస్తున్నామన్నారు. మన్యం లోని గిరిజనులకు క్షయవ్యాధి లక్షణాలు అధికంగా ఉన్నా యని, పేరొందిన ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. గిరి గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిం చి, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సునీత, కౌన్సిలర్ విజయ, కో– ఆర్డినేటర్ సుబ్బారావు, అధిక సంఖ్యలో గిరి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పార్లమెంట్ అసెంబ్లీ పరిశీలకుల సమావేశంలో పాల్గొన్న చిక్కాల

**పాయకరావుపేట, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** తాడేపల్లిలో జరిగిన వైకాపా పార్లమెంట్ అసెంబ్లీ పరిశీలకుల సమావేశంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు పాల్గొన్నారు.అనంతరం వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని చిక్కాల రామారావు,వీసం రామకృష్ణ,దంతులూరి దిలీప్ కుమార్,ఏరువాక సత్య రావు,పైల శ్రీనివాసరావు,చింతలపూడి వెంకటరామయ్య తదితరులు పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు.



# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు



**గాజువాక, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి వడ్లపూడి ఆర్ హెచ్ సి కణితి యాదవ్ స్ట్రీట్ లో డ్వాక్రా సంఘం మహిళలతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ముఖ్య అతిధి జగన్ మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారని అన్నారు. కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయరామరాజు, పోతల కృష్ణ, సుందర్ సునీల్, వెంకటేష్, డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీమద్యం ప్రధాన సూత్ర దారి జగన్, పాత్రధారి జోగి రమేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**– ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, 67 వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస రావు డిమాండ్**



**గాజువాక, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** కల్తీ మద్యాన్ని ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలలో అస్థిరత పాలు చేయాలని కుట్రలు పన్నిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి, ఆయన చెంచా పాత్రధారి జోగి రమేష్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, 67 వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం గాజువాక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పలువురు టీ డి పి నాయకులు సమావేశమై వై.సి.పి చేస్తున్న కుట్రలు కుంతత్రాలు నీచమైన రాజకీయాలు ఎండగట్టాలని తీర్మానించారు.. రాజకీయాలలో కొనసాగే నైతిక అర్హత జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో వైస్సార్సీపీ పార్టీ కోల్పోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షులు తమిరి శివప్రసాద్ రావు , వార్డ్ అధ్యక్షులు సింగూరు అనంత్, అక్కిన లక్ష్మణరావు, గాజువాక నియోజకవర్గ టీడీపీ ప్రతినిధులు బొడ్డ వెంకటరమణ, దొడ్డి సత్యరావు, బైపిల్లి గాంధీ, సింగంపల్లి దేవుడు, గుర్రం నూకరాజు, మాతా సంతోషి, రాష్ట్ర అగ్నికులక్షత్రియ డైరెక్టర్ అంగ కృష్ణ, టీడీపీ బి.సి. నాయకులు పోతిన వెంకటేశ్వర రావు, అజయ్ చౌదరి, పచ్చికూర్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## 86,87 వార్డ్ లకు మంచినిటి సమస్య పరిస్కారం

**సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి జగన్నాధం**



**గాజువాక, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద డి ఈ శ్రీనివాసరావు, ఏఈ కేదార్నాథ్ తో సమావేశం ఎర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్ ) పాల్గొని ప్రసంగించారు. 86,87 వార్డ్ లకు గతంలో ఒకే పైపులైన్ ద్వారా నీరు సరఫరా చేయడం జరిగేది. ఇప్పుడు రెండు వార్డులకు వేరు వేరుగా చెరో మూడు మోటర్లు అమర్చి ఏ వార్డుకి ఆ వార్డుకి వేరు వేరు చేయుటకు సుమారు పది లక్షల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. అమర్చిన మోటార్లతో నీటి సరఫరా చేయడం జరుగుతుందని మన 87వ వార్డ్ కి గతంలో కేటాయించిన సమయాల్లోని మంచినీటి సరఫరా జరుగుతుందని అన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం ప్రారంభం



**అక్కయ్యపాలెం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు అక్కయ్యపాలెం నుండి పోర్టు హాస్పిటల్ వరకు హైవే పక్కన గ్రీన్ బెల్ట్ పార్కు వద్ద ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని విద్యార్థులు, మేధావులు తదితరులతో సంతకాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, బర్కత్ అలీ, కో–ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వాలంటరీ విభాగం జోనల్ ప్రెసిడెంట్ యం.సునీల్ కుమార్, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు పేడాడ రమణికుమారి, నీలి రవి, శ్రీదేవి వర్మ, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, బీశెట్టి ప్రసాద్, హాబీబ్, బలిరెడ్డి గోవింద్, కె.సుకుమార్, ఐ.రవికుమార్, రాష్ట్ర అనుబంధ విభాగం నాయకులు బాణాల తరుణ్, మాజీ కార్పొరేటర్ పామోటి బాబ్జి, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు షేఖ్ బాబ్జి, బాధ శ్రీను, జిల్లా కమిటీ నాయకులు సాడి కేశవ్, బోగవల్లి గోవింద్, జక్కపూడి సత్యనారాయణ, చిరంజీవి, ఎర్రంశెట్టి శ్రీను, పద్మా శేఖర్, గంగా మహేష్, పారుపల్లి రవి, కె.చిన్న, మహేష్ బాబు, మహాదాస్య గోపి, మౌనిక, కడితి రమేష్, అనిల్, బసీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత




**పద్మనాభం, అక్టోబర్ 14, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం తహశీల్దార్ కాకరానందరావు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారనికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పద్మనాభం తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ రెవెన్యూ శాఖ దృష్టి పెట్టిన వాటిల్లో మొదటి ప్రాధాన్యత పిజిఆర్ఎస్ కే అని అన్నారు. 2025 జనవరి 1 నుంచి ఇప్పటివరకు సుమారు పిజిఆర్ఎస్ లో 952 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో 872 ఫిర్యాదులను పరిష్కరించామని 79 ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని తెలియజేశారు. మండలంలోని 25 గ్రామాలు ఉండగా గత ఏడాది 17 గ్రామాలకు రీసర్వే పూర్తయిందని ప్రస్తుతం గంధవరం పూర్తయిందని, కొవ్వాడ పంచాయతీలో గ్రౌండ్ లెవెల్ రీ సర్వే పూర్తయిందని అన్నారు. పాండ్రంగి, పొట్నూరు, రెడ్డిపల్లి గ్రామాలలో రీ సర్వే మొదలుపెట్టి ఉన్నామని తెలియజేశారు. అన్ సెటిల్ పంచాయతీలలో సెటిల్ అవ్వగానే రి సర్వే ప్రారంభిస్తామని తెలియజేశారు. మండలంలోని చాలావరకు ప్రైవేట్ భూములు క్రయవిక్రయాలు జరిగినప్పటికీ రిజిస్ట్రేషన్లు కొన్ని భూములకు జరగకపోవడం వల్ల అటువంటి భూములకు ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని అలాంటి భూములకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లయితే ఆ భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రస్తుత పెండింగ్లో ఉన్న పీజీఆర్ఎస్ ఫిర్యాదులలో ఎక్కువ ఇటువంటి భూ సమస్యలేనని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ల్యాండ్ పూలింగ్ మరియు ల్యాండ్ బ్యాంకింగ్ మొదలుపెట్టి యున్నామని అన్నారు. కృష్ణాపురంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ కొరకు సుమారు 65 ఎకరాలు సేకరించినట్లు తెలియజేశారు. కొవ్వాడలో ల్యాండ్ పూలింగ్ వి ఎం ఆర్ డి టౌన్షిప్ కొరకు 250 ఎకరాలను సేకరించడానికి సర్వే నెంబర్ 237లో ఈ భూ సేకరణ మొదలుపెట్టగా అందులో రస్తాలు గడ్డలు కొండవాలు ప్రాంతాలు అన్ని తీసేగా సుమారు రైతులు అనుభవంలో ఉన్న ల్యాండ్ 150 ఎకరాలుగా గుర్తించామని ఈ 150 ఎకరాలకు గాను 253 మంది రైతులను ప్రాథమిక దశలో గుర్తించామని తెలియజేశారు. ఆ సర్వే నెంబర్ లో ఉన్న రైతులు కొవ్వాడ మరియు కాటిక పల్లి గ్రామానికి చెందిన రైతులుగా గుర్తించి వారికి పలుమార్లు గ్రామ సభలు పెట్టి అవగాహన కల్పించామని అన్నారు. గుర్తించిన రైతులు వివరాలను గతంలో తెలియపరచడం జరిగిందని, అభ్యంతరాలు ఉన్న రైతులు తమ దగ్గర ఉన్న ఆధారాలతో మాకు తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలను, ఇతర సమస్యలను పరిష్కారానికి ఆర్డిఓ ఆధ్వర్యంలో రెండు నెలల సమయం కేటాయించగా నవంబర్ 25 తర్వాత ఆ గ్రామాల రైతులతో గ్రామసభ ఏర్పాటు చేసి ఆర్డీవో సమక్షంలో ల్యాండ్ పూలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు కొవ్వాడ గ్రామం నుంచి 28 అభ్యంతరాలను సేకరించినట్లు తెలియజేశారు. ఈ ల్యాండ్ పూలింగ్ విషయంలో దళారులను మధ్యవర్తులను నమ్మి అమాయకమైన రైతులు బలి కావద్దని నిజమైన రైతులు మోసపోవద్దని అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఫిర్యాదులను గ్రామస్థాయి నుంచి ఆర్డీవో స్థాయి వరకు ఇవ్వవచ్చునని తెలియజేశారు. గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి ఫిర్యాదును సాధ్యమైనంతవరకు వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. మరి కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భవిష్యత్తు అవసరాల దృశ్య ల్యాండ్ బ్యాంకింగ్ మొదలు పెడతామని తెలియజేశారు. పద్మనాభం మండలం చెన్నై కారిడార్ కు ఎకనామికల్ కారిడార్కు సుమారు రెండు గంటల ప్రయాణ దూరములో అందుబాటులో ఉండటంవల్ల అభివృద్ధి వేగం పుంజుకుంటుందని తెలియజేశారు. రీ సర్వేలకు నోడల్ అధికారిగా రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలోని జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తో పాటు ఆర్ఎస్డిటి శ్రీనివాసరావు హెచ్ డి టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గూగుల్ డేటాతో విశాఖ అభివృద్ధి




**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

గూగుల్ డేటా సెంటర్ విశాఖ కి రావటంతో నగరం మరింత అభివృద్ధి పదం లో పయనిస్తుందని, భవిష్యత్తు లో విశాఖ రూపురేఖలు మారిపోతాయని వి ఎం ఆర్ డి ఎ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. మంగళవారం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్న సందర్భంగా మంగళవారం సాయంత్రం సత్యం కూడలి వద్ద వి ఎం ఆర్ డి ఎ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అద్వర్యం లో ఆనంద సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూగుల్ డేటా సెంటర్ పేరిట భారీ కేక్ కట్ చేసారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేయటం శుభ పరిణామమని, ఈ ఒప్పందం ద్వారా ఉత్తరాంధ్ర ప్రపంచ పటంలో నిలపనుందని అన్నారు. అలానే దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ సిటీగా విశాఖపట్నం మారుతుందని అన్నారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయటంతో సుమారు 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి పై నమ్మకంతో పలు కంపెనీలు, సంస్థ లు తమ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి ఉత్తరాంధ్ర యువత, ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజెస్తూన్నామని తెలిపారు. యువత కు బంగారు భవిష్యత్తు కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని , విశాఖకు మళ్ళీ పూర్వ వైభవం వచ్చిందని, ఉత్తరాంధ్రలో నిరుద్యోగ సమస్య ఉండదని ఆశాభవం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ బీజేపీ నాయకులు శ్రీమతి శ్యామల దీపికా, సునీల్ అగ్రవాల్, టీడీపీ 24 వ వార్డ్ అధ్యక్షరాలు బర్ల పద్మలతా బాలకృష్ణ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, కూటమి నాయకులు గొంప ధర్మారావు, నమ్మి రవి కుమార్, బొడ్డేటి మోహన్, కొయిలాడ వెంకటేష్, అక్కిరెడ్డి జగదీశ్, టి ఎన్ ఎస్ ఎఫ్ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు రతన్ కాంత్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు రవి, అవినాష్, వంశీ, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. అనంతరం బాణా సంచా కాల్చి, కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు తినిపించుకుని, సంబరాలు జరిపారు.